30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

మట్టి వినాయక ప్రతిమలతో పరకాల పట్టణంలో భారీ ర్యాలీ




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 240 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 09 రూ - 03/- బుధవారం 27 ఆగస్టు 2025

## వినాయక చవితి శుభాకాంక్షలు



పాఠకులకు శ్రేయోభిలాషులకు పిసిడబ్ల్యూ న్యూస్ యాజమాన్యం తరపున వినాయక చవితి శుభాకాంక్షలు మీకు మీ కుటుంబాలకు ఆ వినాయకుడు ఆశీస్సులు ఉండాలని మనసారా కోరుకుంటూ...

**గమనిక :-**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు మా కార్యాలయంకు సెలవు కావున గురువారం మా పత్రిక వెలువడదు. తిరిగి శుక్రవారం పునః ప్రారంభం

## ఎలక్ట్రిక్ వాహన రంగంలోకి
# మారుతి

- తొలి ఇవి- విటారా
- ఉత్పత్తి ప్రారంభం
- వంద దేశాలకు ఎగుమతి
- లక్ష్యంగా ఉత్పత్తులు
- గుజరాత్ హన్సల్‌పూర్
- ప్లాంట్‌లో ప్రారంభించిన మోడీ






## గవర్నర్లకు విచక్షణాధికారం

**ఆర్థిక బిల్లులును కూడా అడ్డుకోవచ్చు**

**ఇది సమస్యాత్మ అంశమని సుప్రీం అభిప్రాయం**

**న్యూఢిల్లీ,ఆగస్టు 26(పిసిడబ్ల్యూ న్యూస్):**గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మిగతా2లో...


## స్థానిక ఎన్నికలపై
# కసరత్తు




**ఓటర్ల జాబితా విడుదలకు ఇసి నోటిఫికేషన్**

**28లోపు ముసాయిదా జాబితా ప్రకటన**

**హైదరాబాద్,ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు మిగతా2లో...



## జగన్ అక్రమాస్తుల కేసులో వాన్‌పిక్‌కు చుక్కెదురు

**ఛార్జిషీటులో పేరును తొలగించాలన్న పిటిషన్ కొట్టివేత**

**హైదరాబాద్,ఆగస్టు 26(పిసిడబ్ల్యూ న్యూస్):** జగన్ అక్రమాస్తుల కేసులో సీబీఐ ఛార్జ్‌షీట్ నుంచి తమ సంస్థ పేరును తొలగించాలంటూ వాన్‌పిక్ దాఖలు చేసిన మిగతా2లో...


## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం



**హైదరాబాద్,ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉపరితల ఆవర్తన ప్రభావంతో వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉపరితల ఆవర్తనం పశ్చిమ మిగతా2లో...

## నేడు ఖైరతాబాద్ వినాయకుడికి
# ప్రాణప్రతిష్ట

**● మట్టితో పాటు సంప్రదాయ రంగులు ● నేడు పూజలతో అంకురార్పణ**



**హైదరాబాద్,ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** వినాయకచవితి అనగానే ఖైరతాబాద్ గణేషుడే గుర్తుకు వస్తాడు. ఈసారి కూడా ఖైరతాబాద్ వినాయకుడు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాడు. భారీ గణపతిని మట్టితో చేశారు. గణేష్ విగ్రహం తయారీ పూర్తి అయింది. ఏటా హైదరాబాద్‌లో ఎటు చూసినా వినాయకచవితి సందడే కనిపించేది. వినాయక చవితి అంటేనే బోలెడంత జోష్ ఉండేది. చిన్నా, పెద్దా అనే తేడా లేదు. గల్లీ గల్లీలోనూ ఎక్కడ చూసినా గణపయ్య పేరే వినిపించేది. హైదరాబాద్‌లో వినాయక చవితి పండగ ప్రత్యేకతే వేరు. విగ్రహం ప్రతిష్టాపన దగ్గర నుంచీ నిమజ్జనం వరకూ అంతా భక్తి భావంతో ఉప్పొంగిపోతారు. ఘనంగా జరుపుకునేందుకు ఆరాటపడతారు. తమకు తోచిన విధంగా విగ్రాహాలు మిగతా2లో...



## బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర


**- పాల్గొన్న సిఎం రేవంత్, డిప్యూటి భట్టి, మంత్రులు**

**పాట్నా, 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీహార్‌లో ఓటర్ అధికార యాత్ర తిరిగి ప్రారంభమైంది. మంగళవారం బీహార్ లోని సుపాల్ లో సాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కలసి ప్రియాంక మిగతా2లో...

## భారత ఎగుమతులపై 50 శాతం సుంకాలు


**నేటి నుంచే అమల్లోకి రానున్న ట్రంప్ ఆదేశాలు**

**సవాళ్లకు సిద్ధంగా ఉన్నామన్న ఆర్‌బిఐ**




## విశాఖలో రెండు యుద్ధనౌకలు
# జాతికి అంకితం

**- ఆపరేషన్ సిందూర్ ముగియలేదన్న రాజ్‌నాథ్**



**విశాఖపట్నం,ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. పాక్ ఉల్లంఘనలరకు పాల్పడితే మరోమారు బుద్ధి చెప్పడానికి సైనిక బలగాలు సిద్దంగా ఉన్నాయని అన్నారు. కొత్తగా తయారు చేసిన యుద్ధ నౌకలు 'ఉదయగిరి', 'హిమగిరి'లను విశాఖపట్నంలో ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితం చేశారు. మిగతా2లో...

## కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే..
# రాజకీయ సన్యాసం

- ఓట్ చోరీ అంటూ ప్రజలను అవమానిస్తున్న కాంగ్రెస్
- ఓట్ చోరీ జరిగితే బిజెపి 16 సీట్లు గెలిచేది
- మాది నిజంగానే దేవుళ్ల పార్టీ
- పిసిసి చీఫ్ వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటర్



**కరీంనగర్,ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాగ్దానాలు అమలుకాలేదని, మోసపూరిత హామీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఆ పార్టీకి మళ్లీ అధికారం కలేనని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలని బండి సవాల్ చేశారు. మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఓట్ల చోరీ అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న మిగతా2లో...

# గవర్నర్లకు విచక్షణాధికారం

(మొదటి పేజీ తరువాయి)

మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ అంశం కొంత సమస్యాత్మకమనేనని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీం ధర్మాసనం అభిప్రాయంతో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఏకీభవించారు. బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. బిల్లులను 3 నెలల గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించాలంటూ గతంలో జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై దుమారం రేగింది. దీంతో రాష్ట్రపతి దౌపది ముర్ము 12 సందేహాలను లేవనెత్తారు. రాజ్యాంగంలో లేని అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఇవ్వగలదని అపెక్స్ కోర్టుకు 12 ప్రశ్నలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సీజెఐ బీఆర్ గవాయ్, న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్‌నాథ్, పీఎస్ నరసింహా, ఏఎస్ చందూర్‌కర్‌తో కూడిన రాజ్యాంగ ధర్మసనం మంగళవారం నాడు విచారణ జరుపుతోంది.

# జగన్ అక్రమాస్తుల కేసులో వాన్‌పిక్‌కు చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. గతంలో వాన్‌పిక్ పేరును సీబీఐ తన ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. ప్రస్తుతం ఈ కేసు నాంపల్లి సీబీఐ కోర్టులో విచారణలో ఉంది. అయితే, 2022 జులైలో వాన్‌పిక్ ప్రాజెక్ట్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. తమ వాదనలను పరిగణనలోకి తీసుకోకుండా వాన్‌పిక్ ప్రాజెక్ట్ పిటిషన్‌ను అనుమతించారని వాదించింది. సీబీఐ వాదనలను పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం మరోసారి పిటిషన్‌ను విచారించాలని హైకోర్టును ఆదేశించింది. మరోసారి వాన్‌పిక్ ప్రాజెక్టుపై వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. పిటిషన్‌ను కొట్టివేసింది.

# బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

(మొదటి పేజీ తరువాయి)

వాయువ్య దిశలో కదిలి ఉత్తర ఒడిశా దాని సమీపంలోని చత్తీస్‌గఢ్‌ల మీదుగా కదిలే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే రెండు రోజుల్లో అల్పపీడనం మరింత బలపడే అవకాశం ఉందని వివరించింది. తెలంగాణతో పాటు- ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు కురువనున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, విశాఖ, అల్లూరి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురువనున్నాయి. కాకినాడ, పోలవరం, ఏలూరులో భారీ వర్షాలు, ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

# నేడు ఖైరతాబాద్ వినాయకుడికి ప్రాణప్రతిష్ఠ

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్టించేందుకు ఆసక్తి చూపిస్తారు. రెండు, మూడు వారాల క్రితం నుంచే వినాయకచవితి ఉత్సవాల కోసం ఏర్పాట్లు మొదల య్యాయి. ఈసారి కూడా గణేష్ పండుగ కోసం ఉత్సాహంగా ఏర్పాట్లు చేసుకు న్నారు. ముఖ్యంగా ఖైరతాబాద్ గణేష్ ప్రత్యేకా కర్షణ. ప్రతి ఏడాది విశేష అలంకరణతో భక్తుల కు దర్శనమిచ్చే ఖైరతాబాద్ గణపతి ఈసారి మరింత శోభాయమానంగా తయార య్యాడు. వినాయకుడిని పూజిస్తే లోకకల్యాణం జరుగుతు ందని, ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని నమ్మకం. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు, సిఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానాలు అందించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ నేతృత్వంలో కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందచేశారు.

# బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఆర్జేడీనేత తేజస్వి యాదవ్, ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులతో పాటు నేతలంతా కారు పైకప్పుపై కూర్చుని ప్రజలకు అభివాదం చేశారు. ఒకరోజు విరామం తీసుకున్న వోట్ అధికార్ యాత్ర మంగళవారం తిరిగి ప్రారంభమైంది. ఆదివారం అరారియాలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీమాట్లాడుతూ.. బీహార్‌లోని అన్ని భారత కూటమి నియోజకవర్గాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఐక్యంగా పనిచేస్తున్నా యన్నారు. మంచి ఫలితాలుంటాయని చెప్పారు. ప్రతిపక్ష కూటమిలోని అన్ని నియోజకవర్గాలు ఐక్యంగా పనిచేస్తున్నాయి. మేం సైద్ధాంతికంగా,రాజకీయంగా కలుపుకుపోతున్నా మన్నారు. పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ పోతున్నామన్నారు. బీహార్ ఎన్నికల సందర్భంగా ఇండియా కూటమి త్వరలో మేనిఫెస్టోను విడుదల చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు.

# విశాఖలో రెండు యుద్ధనౌకలు జాతికి అంకితం

(మొదటి పేజీ తరువాయి)

ఈ నౌకలను డిజైన్, స్టెల్త్, ఆయుధాలు, సెన్సార్ వ్యవస్థల్లో అత్యాధునిక సాంకేతికతో తయారు చేశారు. దేశంలోని వేర్వేరు షిప్‌యార్డులలో నిర్మించిన రెండు ఫ్రంట్‌లైన్ సర్ఫేస్ యుద్ధ నౌకలను ఒకేసారి జాతికి అంకితం చేయడం ఇదే ప్రథమం. బ్లూ వాటర్ పరిస్థితుల్లో రక్షణ బాధ్యతలను నిర్వర్తించే సామర్థం ఈ నౌకల సొంతం అని తెలిపారు. ఈ రెండు నౌకలు బహుళ పాత్రలు పోషించనున్నాయని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. స్వదేశీ యుద్ధనౌక సామర్థ్యానికి ఈ నౌకలు ప్రతీక. ఆత్మనిర్భర్ భారత్‌కి ఇవి నిదర్శనం. సాంకేతిక పరిజ్ఞానం ఈనౌకల తయారీలో ప్రతిబింబిస్తోంది. 2050 నాటికి 200 యుద్ధనౌకలు నిర్మాణం చేస్తాం అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

# 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

## • కాళేశ్వరం కమిషన్‌పై చర్చించే అవకాశం




**హైదరాబాద్,ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అంతకు ముందు రోజు అంటే 29వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే బిసి రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై మరోమారు చర్చించే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాల్లో కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు- తెలుస్తోంది. ఈ సమావేశాల్లోనే సభ్యులందరికీ కమిషన్ రిపోర్ట్‌ను ప్రభుత్వం అందించనుంది. కాగా, అసెంబ్లీ సమావేశాలు 5 రోజుల పాటు- నిర్వహించే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. అయితే దీనిపై అధికార ప్రకటన వెలువడాల్సి ఉంది.

# ఎలక్ట్రిక్ వాహన రంగంలోకి మారుతి

- తొలి ఇవి- విటారా ఉత్పత్తి ప్రారంభం
- వంద దేశాలకు ఎగుమతి లక్ష్యంగా ఉత్పత్తులు
- గుజరాత్ హన్సల్‌పూర్ ప్లాంట్‌లో ప్రారంభించిన మోదీ




**గాంధీనగర్, ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత ప్రభు త్వం ఎలక్ట్రిక్ వాహనాలకు అందిస్తున్న ప్రోత్సాహంతో అనేక కంపెనీలు భారత అవసరాలతో పాటు- విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఎలక్ట్రిక్ కార్లు, ఈవీ స్కూటర్లను తయారు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మారుతీ సుజుకీ కంపెనీ తయారు చేసిన తొలి మేడిన్ ఇండియా ఎలక్ట్రిక్ కారు విదేశాల్లోనే అమ్మకాలకు సిద్ధం అయ్యింది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతోంది. ఈక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్‌లోని హన్సల్‌పుర్ మారుతీ సుజుకీ మోటార్ ప్లాంట్‌లో రెండు కీలక ప్రాజెక్టులు ప్రారంభించారు. మారుతీ సుజుకీ తొలికారు ఇ-విటారా తో పాటు- హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ ఉత్పత్తి చేసే తొలి ప్లాంట్‌కు జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జపాన్ రాయబారి కీచీ ఒనో పాల్గొన్నారు. భారత్ స్వాలంబన సాధించేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు ఇది ప్రత్యేకమైన రోజు. ఇక్కడ ఉత్పత్తి కానున్న కార్లు 100 దేశాలకు ఎగుమతి కానున్నాయని ఈ కార్యక్రమానికి ముందు మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇ-విటారా తొలికారు యూకేకు ఎగుమతి కానుంది. తోషిబా, డెన్సో, సుజుకీసంస్థల భాగస్వామ్యంతో ఆ ప్లాంట్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ తయారుకానున్నాయి. దాంతో 80 శాతం బ్యాటరీ దేశీయంగా సిద్ధం కానుంది. ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ తన తొలి విద్యుత్ కారు ఇ-విటారా జనవరిలో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఈ కారును 100కు పైగా దేశాలకు ఎగుమతి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా భారత్‌ను గ్లోబల్ ప్రొడక్షన్ హబ్‌గా తీర్చిదిద్దాలనుకుంటున్నట్లు సుజుకీ మోటార్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తొషిహిరో సుజుకీ అప్పుడు వెల్లడించారు. మారుతీ సుజుకీ ఇ-విటారా రెండు బ్యాటరీ ఆప్షన్లతో వస్తోంది. 49 కిలోవాట్ అవర్ బ్యాటరీతో వస్తున్న కారు 144 హెచ్‌పీ శక్తిని, 189 కప టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 61÷ఔర బ్యాటరీ 174 బీహెచ్‌పీని 189 కప టార్క్‌ను విడుదల చేస్తుందని తెలుస్తోంది. అతిపెద్ద బ్యాటరీ వేరియంట్ 500 కిలోమీటర్లకు పైగా రేంజ్ ఇస్తుందని కంపెనీ ప్రదర్శించిన వీడియోలో పేర్కొంది. భారత్‌లో ఇ-విటారా తయారీకి రూ.2,100 కోట్లు- వెచ్చించినట్లు- మారుతీ సుజుకీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ హిసాషి టకేయుచి గతంలో తెలిపారు. మారుతీ సుజుకీ ఈవీలు కొనుగోలు చేసేవారికి స్మార్ట్ హోమ్ ఛార్జర్, ఇన్‌స్టలేషన్ సపోర్ట్‌ను అందించనున్నట్లు- తెలిపారు. తొలిదశలో 100 ప్రధాన నగరాల్లో ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయాలను అందించనున్నట్లు- వివరించారు. ప్రతి 5-10 కిలోమీటర్లకు మారుతీ సుజుకీ ఛార్జింగ్ పాయింట్లను అందుబాటు-లోకి తేనున్నట్లు- చెప్పారు.

# భారత ఎగుమతులపై 50 శాతం సుంకాలు

**నేటి నుంచే అమల్లోకి రానున్న ట్రంప్ ఆదేశాలు**

**సవాళ్లకు సిద్ధంగా ఉన్నామన్న ఆర్‌బిఐ**



**వాషింగ్టన్, ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ ఎగుమతులపై 50 శాతం సుంకాలు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ సర్కార్.. రష్యా చమురు కొనుగోళ్లను సాకుగా చూపి భారత్‌పై మరో 25 శాతం టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 6న ఈ ఎగ్జిటీవ్ ఆర్డర్‌పై 14329పై సంతకం చేసిన ట్రంప్..ఈ నెల 27 నుంచి 50 శాతం టారిఫ్‌లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. దీంతో తాజాగా 25 అదనపు సుంకాలపై అమెరికా అధికారికంగా బహిరంగ నోటీసులు జారీ చేసింది. భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై కొత్త సుంకాలు ఆగస్టు 27 తెల్లవారుజాము 12.01 గంటల నుంచే అమల్లోకి వస్తాయని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ద్వారా హోమ్‌లాండ్ ఆఫ్ సెక్యూరిటీ- విడుదల చేసిన నోటీసుల్లో పేర్కొంది. ఇదిలావుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన అధిక సుంకాల్లో మొత్తం ఎగుమతిదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతుంటే.. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాత్రం టారిఫ్‌ల ప్రభావంపై మాట్లాడారు. యుఎస్ విధించిన 50 శాతం టారిఫ్‌లు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. యుఎస్ టారిఫ్‌లు దేశీయ ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తే ఆర్‌బిఐ తగిన విధాన చర్యలతో స్పందిస్తుందన్నారు. మేము బ్యాంకింగ్ రంగానికి తగినంత నగదు లభ్యతను అందించాము. ముఖ్యంగా ఎక్కువగా ప్రభావితమైన రంగాలకు మద్దతును ఇవ్వడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము. ఆర్‌బిఐ ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తూనే మరోవైపు ఆర్థిక వృద్ధిపై దృష్టి కోల్పోలేదని మల్హోత్ర అన్నారు.భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని మల్హోత్ర ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ వద్ద ఇప్పటికే 695 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు ఉన్నాయని.. ఇవి 11 నెలల విదేశీ వాణిజ్యానికి సరిపోతాయన్నారు. సుంకాల మొత్తం ప్రభావం తక్కువగా ఉంటు-ందని మల్హోత్ర తెలిపారు. అయితే.. రత్నాలు, ఆభరణాలు, -టె-క్స్-టైల్స్, దుస్తులు, ఎంఎస్‌ఎంఇ రంగాలపై కొంత ప్రభావం ఉండవచ్చన్నారు. ప్రభుత్వం ఉచిత వాణిజ్య ఒప్పందాలపై కూడా దృష్టి సారిస్తోందన్నారు. వృద్ధికి తమ వంతుగా ఇప్పటికే రెపోరేటు-ను 100 బేసిస్ పాయింట్లు- తగ్గించిందని గుర్తు చేశారు. అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న అంశాలను అధిగమించేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. బ్యాంక్ రుణాలను విస్తరించేందుకు అవసరమైన చర్యలను తాము పరిశీలిస్తున్నామన్నారు. పెట్టుబడుల సైకిల్‌ను సృష్టించేందుకు వీలుగా కార్పొరేట్‌లు, బ్యాంక్‌లు ఓ తాటి పైకి వచ్చి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే దేశాభివృద్ధి ముందు కెళ్తుందని మల్హోత్ర అన్నారు. ధరల స్థిరీకరణ, ఆర్థికవృద్దే లక్ష్యంగా ద్రవ్య పరపతి విధానం కొనసాగుతుం దన్నారు. స్థూలంగా భారత ఆర్థికవ్యవస్థ పునాదులు బలంగా ఉన్నాయన్నారు.

# స్థానిక ఎన్నికలపై కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణకు ఆదేశించింది. ఇదిలావుంటే తెలంగాణ కేబినెట్ సమావేశం ఆగస్టు 29న మధ్యాహ్నం 3:30గంటలకు జరగనుంది. సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ అధ్యక్షతన ఈ భేటీ- జరగనుంది. బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీ సమావేశాల తేదీ ఖరారు, సర్పంచ్ ఎన్నికలు,కాళేశ్వరం నివేదికపై ప్రధానంగా ఈ భేటీ-లో చర్చించనున్నారు. ముఖ్యంగా అందరు ఎదురు చూస్తోన్న పంచాయతీ ఎన్నికల నిర్వాహణపై ఈ కేబినెట్ భేటీలో క్లారిటీ రానుంది. సెప్టెంబర్ 30 లోపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతంరిజర్వేషన్లు కల్పించే బిల్లు, పంచాయతీ రాజ్ చట్ట సవరణ ఆర్డినెన్స్ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండటంతో రిజర్వేషన్లపై ఇప్పటికే న్యాయ నిపుణుల సలహా తీసుకుంది సబ్ కమిటీ-. ఆగస్టు 28 లోపు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనుంది . సబ్ కమిటీ- ఇచ్చే నివేదికపై కేబినెట్ లో చర్చించి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనుంది.

# కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం

(మొదటి పేజీ తరువాయి)



ఆరోపణలు అర్ధరహితమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 30 ఏళ్లుగా తాను ప్రజాప్రతినిధిగా ఉన్నానని చెప్పారు. వార్డు మెంబర్ కానివాళ్లు కూడా విమర్శించడం సరికాదన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. దొంగ ఓట్లు- అంటూ కాంగ్రెస్ నేతలు చేసే దుష్ప్రచారం ప్రజలను అవమానించడమేనని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీలకు ఒక్క పైసా అయినా ఇచ్చిందా? కేంద్రం నిధులు ఇస్తుందనే ఇప్పుడు స్థానిక ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు రాత్రిపూట యాత్రలు చేయడం ఏమిటో అర్థం కావడం లేదు. కరీంనగర్‌లో ప్రతి ఓటూ పరిశీలించి దొంగ ఓట్ల తీసేయాలి. రెండు చోట్ల ఓటు- వేయడం ఎవరికైనా సాధ్యమా?అవగాహన లేకుండా ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. పీసీసీ అధ్యక్షుడు ఓట్ల చోరీ గురించి కాకుండా సీట్ల చోరీ గురించి మాట్లాడాలి. రొహింగ్యాల విషయంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు. దేశం ముఖ్యమా? ఓటు- బ్యాంకు ముఖ్యమా? అప్పుడు భారత రాష్ట్ర సమితి.. ఇప్పుడు కాంగ్రెస్.. రెండూ అదే తరహా రాజకీయాలు చేస్తున్నాయని బండి సంజయ్ విమర్శించారు. ప్రజలను కలవకుండా రాత్రి పూట యాత్రలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. టీ-పీసీసీ చీఫ్ ఒక గజినీ.. ఆయనను ఎవరైనా గుర్తు పడతారా అని ప్రశ్నించారు. మహేష్ గౌడ్ వార్డు మెంబర్‌గా కూడా గెలిచావా అని బండి సంజయ్ నిలదీశారు. తెలంగాణలో ఓటు- చోరీ జరిగితే.. కాంగ్రెస్ ఎనిమిది ఎంపీ సీట్లు కూడా తామే గెలిచే వాళ్లమని చెప్పుకొచ్చారు. ప్రజల ఓట్లతో మహేష్ గౌడ్ ఒక్కసారైనా గెలవాలని ఛాలెంజ్ చేశారు. కర్ణాటక, తెలంగాణలో మీరెలా గెలిచారని ప్రశ్నించారు. టీపీసీసీ చీఫ్ బీఆర్ఎస్ మనిషి అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆయనకు సెక్యూరిటీ- కావాలని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఓటు- చోరీ జరిగిందని ప్రజలను మహేష్ గౌడ్ అవమానిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలే ఓట్ల బిచ్చగాళ్లు అని విమర్శించారు. టోపీలు పెట్టుకుని ఓట్ల కోసం వెళ్లేది కాంగ్రెస్ నేతలే అని ఆక్షేపించారు. రోహింగ్యాలు వచ్చింది కాంగ్రెస్ హయాంలోనేనని బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కేంద్రం నిధుల కోసమే ఇప్పుడు స్థానిక ఎన్నికలు జరుగుతాయని బండిసంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పంచాయితీలకు ఒక్క పైసా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. 6 గ్యారెంటీలపై ప్రజలు కొట్టేట్లు ఉన్నారని, కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. కరీంనగర్ లో ఒక్కో మైనార్టీ ఇంట్లో 200 ఓట్లున్నాయని పేర్కొన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ లో అధికారం ఎలా వచ్చిందని బండి ప్రశ్నించారు. ఎన్నికలున్నా.. లేకున్నా హిందూ ధర్మం కోసం నిలబెడతాం అని స్పష్టం చేశారు. భైంసాలో హిందువుల ఇళ్లు తగలబెట్టినప్పుడు వాళ్లెక్కడికి వెళ్లారని నిలదీశారు. తమది దేవుళ్ల పార్టీ అని మీది బిచ్చపు బతుకు అని ఎద్దేవా చేశారు. సనాతన ధర్మం కోసం బిజెపి నిలబడుతుందని, యుపిఎ హయాంలోనే రోహింగ్యాలు దేశంలోకి వచ్చారని తెలిపారు. కరీంనగర్ లో హిందూ ఓటు- ద్వారానే గెలిచానని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# మట్టి వినాయక ప్రతిమలతో పరకాల పట్టణంలో భారీ ర్యాలీ



**పరకాల, ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణంలోని బిట్స్ పాఠశాలలో ప్రిన్సిపల్ పిండి యుగేందర్ ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకొని విద్యార్థులందరితో మట్టి వినాయక ప్రతిమలతో పరకాల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో భాగంగా మట్టి వినాయకులను స్థానిక ప్రజలకు పంచుతూ మట్టి గణపతినే పూజిద్దాం, నీటి కాలుష్యాన్ని అరికట్టుదాం మట్టి విగ్రహాలతో పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని రంగుల విగ్రహాలను మానేద్దామని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా. రాజేంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ కూడా కాలుష్య రహిత వినాయక ప్రతిమలను పూజించాలని జల,ధ్వని కాలుష్యాలని అరికట్టాలని ఈ విషయం ప్రతి ఒక విద్యార్థి తమ చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. తర్వాత మట్టి గణపతి విగ్రహాలను తీసుకు వచ్చిన విద్యార్థులందరినీ అభినందించి వారికి తగిన బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్. ఏ. రాజేంద్రప్రసాద్ రెడ్డి, సెక్రటరీ రాజేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ యుగంధర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# చైన్ స్నాచర్ ఆట కట్టించిన వరంగల్ కమిషనరేట్ పోలీసులు



**హన్మకొండ ఆగస్టు 26(పిసిడబ్ల్యు న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషన రేట్ పరిధిలో నిర్మానుష్య ప్రదేశాల్లో రోడ్లపై ఒంటరిగా వెళ్తున్న మహిళలే లక్ష్యంగా వారి మెడల్లో చైన్ స్నాచింగ్ లతో పాటు ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని కెయూసి, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. అరెస్టు చేసిన నిందితుడి నుండి సూమారు 23 లక్షల 50వేల రూపాయల విలువ గల 237 గ్రాముల బంగారు పుస్తెల తాళ్ళు, గొలుసులు, మూడు ద్విచక్ర వాహనాలు, పదివేల రూపాయల నగదు, ఒక సెల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టు కు సంబందించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం, దామెర ప్రాంతానికి చెందిన మంతుర్తి హరీష్ (29), ప్రస్తుతం హన్మకొండ రెడ్డి కాలనీలో అద్దె ఇంటిలో నివాసం వుంటున్న నిందితుడు డిగ్రీ వరకు చదువు పూర్తి చేసిన ఓ సిమెంట్ కంపెనీలో క్వాలిటీ టెక్నిషన్ గా హైదరాబాద్‌లో పని చేసేవాడు ఇదే క్రమములో మొదటగా ఈ ఏడాది ఇదే సిమెంట్ కంపెనీలో ఇంజ నీర్‌గా పని చేస్తున్న సహా ఉద్యోగి ఇంటిలో బంగారు గోలుసు చోరీకి పాల్పడి దానిని స్థానిక మణిప్పురం గోల్డ్ లోన్ కంపెనీలో తాకట్టు పెట్టగా వచ్చిన డబ్బుతో నిందితుడు జల్సా లు చేసేడు. ఈ సంఘటలో నిందితుడుని స్థానిక నెరెడ్ మెట్ పోలీసులు జైలుకు తరలించారు. బెయిల్‌పై విడుదల్కైన నిందితుడిలో ఏలాంటి మార్పు రాకపోగా తన జల్సాలకు అవసర మైన డబ్బు తన వద్ద లేక పోవడంతో నిర్మానుష్య ప్రదేశాల్లో ఒంటరిగా రొడ్డుపై వెళ్తున్న మహిళల మెడలో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడి వాటిని అమ్మగా వచ్చిన డబ్బుతో జల్సాలు చేద్దామనుకున్న నిందితు డు ముందుగా చైన్ స్నాచింగ్ చేసేందుకు ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసి వెళ్ళి చైన్ స్నాచింగ్ లకు పాల్పడేవాడు. ఇదే రీతిలో నిందితుడు వరంగల్ పోలీస్ కమిషన రేట్ పరిధిలో మొత్తం పది చైన్ స్నాచింగ్‌లు, మూడు ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడ్డాడు. ఇందులో కెయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు, రాయ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు, అలాగే సుబేదారి, కాజీపేట, హసన్‌పర్తి, కమలాపూర్, కరీంనగర్ జిల్లాలోని చిగురుమామిడి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చొప్పున చైన్ స్నాచింగ్ చోరీలకు పాల్పడగా, హన్మకొండ, హసన్ పర్తి, సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నిందితుడు మూడు ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడటం జరిగింది. ఈ వరుస చైన్ స్నాచింగ్ చోరీలపై అప్ర మత్తమైన పోలీసులు క్రైమ్స్, హన్మకొండ ఏసిపిల అధ్వర్యంలో ప్రత్యేక బృందాలతో



దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు అందు బాటులో వున్న టెక్నాలజీని వినియోగించు కోని నిందితుడుని గుర్తించిన పోలీసులు పక్కా సమచారంతో పోలీసులు మంగళవారం ఉదయం యాదవ్‌నగర్ క్రాస్ రోడ్డు వద్ద వాహన కెయూసి, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో చోరీ చేసిన బంగారు గోలుసులను విక్రయించేం దుకు అనుమానస్పదంగా చోరీ చేసిన ద్విచక్ర వాహ నంపై వస్తున్న నిందితుడు ని రొడ్డుపై తనిఖీలు చేస్తున్న పోలీసులను చూసి తప్పించుకొని పారిపోతున్న నిందితుడుని పోలీసులు పట్టుకొని తనిఖీ చేయగా నిందితుడి వద్ద బంగారు గొలుసును గుర్తించిన పోలీసులు నిందితుడిని పోలీసులు అదుపులో తీసుకొని విచారించగా నిందితుడు పాల్పడిన చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహన చోరీలను అంగీకరించాడు. నిందితుడు ఇచ్చిన సమాచారంతో అతను నివాసం వుంటున్న అద్దె ఇంటి నుండి పోలీసులు మిగితా చోరీ సోత్తును స్వాధీనం చేసుకున్నారు.నిందితుడుని పట్టుకొవడం లో ప్రతిభ కబరిచిన క్రైమ్స్ డిసిపి గుణశేకర్, క్రైమ్స్ ఏసిపి సదయ్య, హన్మకొండ ఏసిపి నర్సింహరావు, కెయూసి, సిసిఎస్ ఇన్స్‌స్పె క్టర్లు రవి కుమార్, రాఘ వేందర్, ఏఏఓ సల్మాన్ పాషా, సిసిఎస్ ఎస్.ఐ లు రాజ్ కుమార్, శివకుమార్, హెడ్ కానిస్టేబుళ్ళు అంజయ్య, జంపయ్య, కానిస్టేబుళ్ళు మధుకర్, చంద్రశేకర్, రాములు, నగేష్‌ల తో కెయూసి పోలీస్ స్టేషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు

# అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి




**అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలి**

**లోప పోషణ కలిగిన పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**జిల్లా కలెక్టరేట్లో అంగన్వాడీ కేంద్రాలలో అభివృద్ధి పనుల పురోగతి, చిన్నారుల విద్య ఆరోగ్యం పై అధికారులతో సమీక్ష**

**హన్మకొండ ఆగస్టు 26(పిసిడబ్ల్యు న్యూస్):** అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు చేపట్టిన అభివృద్ధి పనుల ను త్వరగా పూర్తి చేయాల ని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా లోని అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ప్రస్తుత స్థితి గతులపై మహిళా శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాల లో చేపట్టిన తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, తదితర పనుల గురించిన వివరాలను పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు పనులు మంజూరై ఇంకా మొదలు పెట్టని కేంద్రాలలో వెంటనే పనులు ప్రారంభించాలన్నా రు. ఈజీఎస్ పథకం కింద కొత్త భవనాల నిర్మాణాలు మొదలు పెట్టని చోట్ల వెంటనే పనులు మొదలు పెట్టాలన్నారు. వరద నష్టం కారణంగా అంగన్వాడి కేంద్రాల భవన మరమ్మత్తు పనులు మంజూరైన కేంద్రా లలో పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జయంతి, సీడీపీవోలు, అంగన్వాడీ సూపర్ వైజర్లతో అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న విద్యార్థులు, ఆయా సెక్టార్ల పరిధిలో ప్రయివేట్ పాఠశాలల్లో ప్రీ స్కూల్ చదువుతున్న విద్యార్థులు, అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉండే చిన్నారులకు ఆరోగ్య సమస్యలు ఉన్న చిన్నారు లు బరువు పెరగడానికి ఎలాంటి సదుపాయాలను కల్పిస్తున్నారు, తదితర వివరాలను డిడబ్ల్యువో, సిడిపిఓలు, అంగన్వాడి సూపర్వైజర్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన మూడు నెలల పూర్తి సమాచారంపై నివేదికను అందించాలన్నా రు అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవల రికార్డుల నిర్వహణ సరిగ్గా నిర్వహించాలన్నారు. కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్ నిర్వహించాలన్నారు. ఈసీసీ ఈ విధానంలో సిలబస్, టైం టేబుల్ ను అంగన్వాడీ టీచర్లు తప్పని సరిగా పాటించాలన్నారు. ప్రతినెల సామ్, మామ్ పరీక్షలు నిర్వహించాల న్నారు బాలింతలకు ఆరు నెలల వరకు ఐరన్ పోలిక్ మాత్రాలను అంగన్వాడీ కేంద్రాల ద్వారా తప్పని సరిగా అందించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్య ను పెంచాలని, అంగన్వాడి కేంద్రాల పని తీరును తెలియజేసే విధంగా గ్రేడింగ్ ఇవ్వాలన్నారు. లోప పోషణ కలిగిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్స్ తో వైద్య సేవలను అందించాలన్నా రు. అంగన్వాడీ టీచర్ల ద్వారా ప్రీ స్కూల్ చిన్నారుల అభివృద్ధి పరిశీలన చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో సిడిపిఓలు విశ్వజా, స్వాతి, స్వరూప, పోషన్ అభియాన్ అధికారులు, సిబ్బంది, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో అక్టోబర్ 10న ZPL-2 గ్లేస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**వరంగల్,ఆగస్టు26(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ నగరంలో క్రికెట్ అభిమానులకు పండుగ వాతావరణం నెలకొననుంది. ZPL-2 గ్లేస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ - 2025 ఈ ఏడాది అక్టోబర్ 10న CKM కాలేజ్ గ్రౌండ్‌లో ఘనంగా ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్‌ను మరింత వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సారి తొలిసారిగా ఆటగాళ్ల వేలం విజయవంతంగా నిర్వహించబడగా, 120 మంది ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఎంపికయ్యారు. వీరిని 8 శక్తివంతమైన జట్లుగా విభజించి 20 ఓవర్ల పోరాటాలు నిర్వహించనున్నారు. ప్రతి మ్యాచ్‌ను YouTube Live ద్వారా ప్రసారం చేయనుండటం విశేషం. స్పాన్సర్లు ఈ టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన ప్రధాన స్పాన్సర్లు:అజాజ్ భాయ్ అంజలి కిడ్నీ కేర్ - డా. నరేశ్ సముద్రాల, షకీల్ సాహెబ్ - 1 కన్వెన్షన్, ప్రతిమా క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ - డా. అవినాష్, అబ్దుల్ రషీద్ - ఎం ఏ ఆర్ కన్స్ట్రక్షన్, మొ. ఆసిమ్ హుస్సేన్ - జారా కన్స్ట్రక్షన్, మొ. ఫుర్కాన్ - 21వ డివిజన్ కార్పొరేటర్, సురేష్ జోషి - 22వ డివిజన్ కార్పొరేటర్, బస్వరాజ్ కుమార్ - 13వ డివిజన్ కార్పొరేటర్, కె.పీ. సాహెబ్, ఇమ్తియాజ్ సాహెబ్ - ఇస్మాయిల్ స్టీల్స్, నోమాన్ బ్రదర్స్‌గల్ఫ్ దేశాల ప్రత్యేక స్పాన్సర్లుఅరిఫ్ భాయ్ , మిర్జా ఇమ్తియాజ్ అలీ , మిర్జా ఇలియాస్ అలీ, మతీన్ (ఖతార్), మొహ్ద్ అక్రామ్, జబీర్ (ఖతార్). నిర్వాహకులుజిటోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు:మొ. ఫారూక్, మొ. అరిఫ్, మొ. సమీర్, మొ. సాజిద్ సుల్తాన్, మొ. రిజ్వాన్. ముఖ్య అతిథులుప్రారంభ మ్యాచ్‌కు సీఐ ఇంటెజర్గంజ్ శుకూర్ సాహెబ్ ముఖ్య అతిథిగా హాజరవుతారు. అదేవిధంగా కార్పొరేటర్ బస్వరాజ్ కుమార్, దిన్నా భాయ్ ప్రత్యేక అతిథులుగా పాల్గొంటారు.

# డిగ్రీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు



**హనుమకొండ,ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏఐఎస్ఈసీటి సంస్థ సిటీ మహిళా డిగ్రీ కాలేజ్, శివాని డిగ్రీ కాలేజ్‌లతో కలిసి నైపుణ్య శిక్షణ పై ఎంఓయూ కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యంతో 250 మంది వెనుకబడిన విద్యార్థులకు బీఎఫ్ఎస్ఐ రంగంలో పరిశ్రమ ప్రమాణాల శిక్షణ అందించబడుతుంది. ఫైనాన్షియల్ అకౌంటింగ్, బ్యాంకింగ్, సాఫ్ట్ స్కిల్స్ శిక్షణతో పాటు, శిక్షణ అనంతరం ప్రత్యేక ప్లేస్‌మెంట్ సహాయం కల్పించబడుతుంది. దీంతో విద్యార్థులకు ఫైనాన్షియల్ ఆపరేషన్స్, కస్టమర్ సర్వీస్ (వాయిస్, నాన్-వాయిస్) రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయి. ఏఐఎస్ఈసీటి గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో డిజిటల్ లిటరసీ, నైపుణ్యాభివృద్ధి, విద్య, ఉపాధి సృష్టి రంగాలలో పనిచేస్తూ ఇప్పటివరకు 6 లక్షల మందికి పైగా యువత జీవితాలను మార్చింది. సమర్థవంతమైన వ్యవస్థలతో, కార్పొరేట్ భాగస్వామ్యాల ద్వారా తుదిమైలు వరకు నైపుణ్యాలను చేరవేస్తూ, గ్రామీణ స్థాయిలో ఉన్న స్కిల్ గ్యాప్‌ను తగ్గిస్తోంది. ఈ సందర్భంగా జెన్పాక్ట్ సీనియర్ మేనేజర్ గౌరి మహేంద్ర, ఆమె బృందం, ఏఐఎస్ఈసీటి జోనల్ కోఆర్డినేటర్ విపుల్ శర్మ, శివాని డిగ్రీ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ వి. సురేష్, అలాగే సిటీ మహిళా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్. కె. అమర జ్యోతి పాల్గొన్నారు.

# మల్లంపల్లి ప్రెస్ క్లబ్ ఏకగ్రీవ ఎన్నిక

**అధ్యక్షుడిగా బిక్కనూరు సుమన్ ,ప్రధానకార్యదర్శిగా జలీల్ , కోశాధికారిగా ప్రదీప్**





అధ్యక్షుడు సుమన్

**ములుగు జిల్లా,ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లాలోని జెడి మల్లంపల్లి మండల కేంద్రంలో జర్నలిస్టులు సమావేశం నిర్వహించు కున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన మండలంలో జర్నలిస్టులు సమిష్టిగా ఏకగ్రీవంగా ప్రెస్ క్లబ్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బిక్కనూరి సుమన్ ప్రధాన కార్యదర్శిగా ఎండి జలీల్ కోశాధికారిగా ధూబసి ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షులుగా బక్కి నాగరాజు, గాదే సుమన్, సహాయ కార్యదర్శిగా పోనుగంటి రవీందర్ ,గోల్కొండ రాజు, కార్యవర్గ సభ్యులుగా హరీష్, నటరాజ్, దేవి శ్రీ ప్రసాద్, విష్ణు లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు తను ఎన్నికకు సహకరించిన జర్నలిస్టులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో జాలిగా శ్రీనివాస్ సుంకరి సంపత్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.




కోశాధికారి ప్రదీప్



కార్యదర్శి జలీల్

## కవ్వంపల్లికి కేంద్ర మంత్రి పరామర్శ...





**కరీంనగర్,ఆగస్టు26(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నివాసానికి వెళ్లారు. కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కవ్వంపల్లి ఇంటికి వెళ్లిన బండి సంజయ్ ఆయనను పరామర్శించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి కూడా బండి సంజయ్ తోపాటు పరామర్శించారు.


## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**గంగాధర ఆగస్టు 26 (పి సి డబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం కరీంనగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.జనహితయాత్రతో చొప్పదండి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని నాయకులు ఎమ్మెల్యేకు వివరించారు.ఎలాంటి సంఘటనలు జరగకుండా యాత్ర విజయవంతం కావడానికి పకడ్బందీగా ప్లాన్ చేశారని ఎమ్మెల్యే ని కొని ఆడారు. జనహిత యాత్ర విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి, గణపతిని అందజేసి అభినందించారు.

## నేతన్నలకు ఆర్థిక చేయూత - నేతన్న పొదుపు నిధులు విడుదల...







**సిరిసిల్ల,ఆగస్టు26 (పీసీడబ్ల్యూ న్యూస్):** చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ లో నేతన్న పొదుపు (త్రీ ఫండ్) నిధుల విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మరియు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు.మంత్రి మాట్లాడుతూ, నేతన్నల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి మరింత సహాయం అందించడానికి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ నిధుల విడుదల కార్యక్రమం నేతన్నలకు ఆర్థికంగా మరింత భరోసా కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. నేతన్నలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎలబోత్తారం యుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ...



**కరీంనగర్ రూరల్,ఆగస్టు26(పీసీడబ్ల్యూ న్యూస్):** మంగళవారం రోజున ఎంపీ యుపిఎస్, ఎలబోతారం కరీంనగర్ రూరల్ మండలం పాఠశాలలోని విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ జరిగింది. ఇట్టి దుస్తులను కరివేద వేణు మాధవరెడ్డి తల్లి మణమ్మ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె.విద్యాసాగర్, ఉపాధ్యాయులు ఎస్.వైష్ణవి, వై.రమాదేవి, కే.రమ పాల్గొన్నారు. గ్రామంలోని ప్రముఖులు వేల్పుల శ్రీనివాస్ యాదవ్, వండర్ యూత్ క్లబ్ అధ్యక్షులు శ్రీగోపాల్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తప్పట్ల ధర్మయ్య, నరసయ్య బుచ్చల అశోక్, వాసాల రాములు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాల్గొన్న వారికి ప్రధానోపాధ్యాయులు సన్మానం చేశారు.

## గణేష్ మండప నిర్వాహకులకు ముఖ్య సూచనలు



**గంగాధర, ఆగస్టు 26(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని గ్రామలలోగణేష్ మండపాలను ఏర్పాటు చేసే గణేష్ ఉత్సవ నిర్వాహకులకు భద్రత , బందోబస్తు కోసం గణేష్ ఆన్లైన్ నమోదు తప్పనిసరి అని SI వంశీ క్రిష్ణ తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. పోలీస్ శాఖ రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబందించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ , మండపాలకు సంబందించిన సమాచారం కోసం మాత్రమే రూపొందించినది అన్నారు. ఈ సమాచారం ద్వారా భద్రత , బందోబస్త్ ఏర్పాటు చేయడానికి పోలీస్ వారికి సులువుగా ఉంటుందని తెలిపారు. గణేష్ ఉత్సవ నిర్వహకులు గణేష్ విగ్రహాలను వారి ప్రాంతాలలో ఏర్పాటు చేసే ముందు , ముందస్తు సమాచారం పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలని అందుకోసం ఏదైనా కంప్యూటరు లేదా మొబైలు నందు అప్లై చేసుకోవాలన్నారు. అందుకోరకు http://policeportal.tspolice.gov.in/index.htm అనే సైటు నందు వివరాలు పొందుపరిచి అప్లికేషన్ ను పోలీస్ స్టేషన్లో అందజేయాలని సూచించారు.సామాజిక మాద్యమాలలో వచ్చే ఎలాంటి అసత్య ప్రచారాలను నమ్మకూడదని , ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉన్న ,నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని గంగాధర SI వంశీ క్రిష్ణ తెలిపారు.గణేష్ మండప నిర్వాహకులకు ముఖ్య సూచనలు.ఇటీవల దేశములో, రాష్ట్రములో కొన్ని సంఘటనలు చోటుచేసుకోవడం, అలాంటి దాడులను సంఘటనలను నివారించుటకు, మతసామరస్యాన్ని కాపాడుటకు ప్రభుత్వం పలు చర్యలు చేపడుతున్నది. గణేష్ ఉత్సవములను శాంతియుతంగా నిర్వహించుటకై పోలీస్ శాఖ తరపున కొన్ని సూచనలు జారీ చేయబడినవి. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన గూర్చి.నిర్వాహకులు ప్రతిమల విగ్రహాల ప్రతిష్టాపనకు కమిషనరేట్ నుండి అనుమతి పొందవలసి ఉంటుంది. అనుమతి లేకుండా విగ్రహాల ప్రతిష్టాపన జరపరాదు.విగ్రహాలు మట్టి, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ లేకుండా పర్యావరణ హితంగా మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలి.విగ్రహాల ఎత్తు 6 అడుగులకు మించరాదు.మండపాల వద్ద పేకాట ఇతర అసాంఘిక కార్యక్రమాలు చెయ్యరాదు.మండపం వద్ద ధ్వని మోతాదులు నియంత్రించాలి.బాణాసంచా వాడరాదు.విగ్రహాల నిమజ్జనం సమయంలో క్రమబద్ధత పాటించాలి.మద్యం సేవించి నిమజ్జనంలో పాల్గొనరాదు.వాహనాలను సక్రమంగా పార్క్ చేయాలి.మండపాల వద్ద సౌకర్యాల విషయంగా గమనించవలసినవి.మండపాల వద్ద అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.మండపాల వద్ద CC కెమెరాలను ఏర్పాటు చెయ్యాలి.ఎలక్ట్రిక్ వైర్లు సురక్షితంగా అమర్చాలి.రాత్రివేళల్లో వెలుగులు సక్రమంగా ఉండాలి.మండపాలలో మైకులు (సౌండ్ బాక్స్) రాత్రి 10.00 గంటల తరువాత వాడరాదు.ఉరేగింపు నిమజ్జనానికి సంబంధించి నిర్వాహకులు క్రమబద్ధంగా నిమజ్జనం చేయాలి.నిమజ్జన సమయంలో ఇతర మతాల ప్రార్థనా మందిరాల వద్ద శాంతి భద్రతలకై జాగ్రత్త వహించాలి.ట్రాఫిక్ నియమాలు పాటించాలి.పోలీసులు ఇచ్చిన మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలి అని ఎస్ఐ వంశీకృష్ణ తెలిపినారు.ఫిర్యాదు నంబర్లు: 100.పోలీస్ కంట్రోల్ రూం: 0878-2249333, 9440795191.

## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం

- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా ఆందోళ్ నియోజకవర్గం ఆందోల్ మండలం డాకూర్ గ్రామంలోమంగళవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పట్లోళ్ల మంజుశ్రీ జైపాల్ రెడ్డి స్వగృహంలో మండల స్థాయి ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ముఖ్యఅతిథిగా అందోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో మనం ఎలా ముందుకు పోవాలనే అంశంపై మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఆందోల్ మండల అధ్యక్షులు లక్ష్మీ కాంత్ రెడ్డి, అందోల్ మండలం మాజీ ఎంపీపీ జడ్పిటిసి గడ్డమొల్ల అర్జునయ్య, మండల మాజీ ఎంపీపీ బాలయ్య, పార్టీ సీనియర్ నాయకులు తాలెల్మ గ్రామం మాజీ సర్పంచ్ లింగన్న, డాకూర్ గ్రామం మాజీ సర్పంచ్ తమ్మలి శ్రీనివాస్, ఆరిటిక్యాల శంకరయ్య,మాజీ ఎంపీటీసీ గాండ్ల హనుమంతప్ప, మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి.గౌసుద్దిన్, అందోల్ మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.



## టిపిసిసి అధ్యక్షుడి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బిజెపి నాయకులు...



**శంకరపట్నం,ఆగస్టు26(పీసీడబ్ల్యూ న్యూస్):** టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో శంకరపట్నం మండల కేంద్రంలో మహేష్ గౌడ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ప్రభుత్వ యంత్రాంగాన్ని అపహాస్యం చేస్తూ కాంగ్రెస్ నాయకులు ఇష్టరాజ్యంగా మాట్లాడుతున్నారని ప్రజాస్వామ్య యుతంగా రెండుసార్లు కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా ఎన్నికై కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న బండి సంజయ్ ని వార్డు మెంబరుగా కూడా గెలవని మహేష్ గౌడ్ విమర్శించడం సిగ్గు చేటని, ఆయన మాటలతో కరీంనగర్ ఓటర్లను అవమానపరిచినట్టుగానే భావిస్తున్నామని, మహేష్ కుమార్ గౌడ్ కరీంనగర్ ఓటర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి నాయకులు దొంగల రాములు, జంగ జైపాల్, దాసరపు నరేందర్, కొయ్యడ అశోక్, కొయ్యడ కుమార్, కనకం సాగర్, మందడి జగ్గారెడ్డి, బిజిలి సారయ్య, పడాల వెంకటలక్ష్మి, పెసరి వీరార్జున్, రాజిరెడ్డి, చెర్ల శ్రీనివాస్, దాసరి సంపత్, గౌరవేని శ్రీనివాస్, జానపట్ల రాజిరెడ్డి, ప్రశాంత్, రవి, అనీల్, సతీష్, నర్సయ్య లతపాటు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడిపై బండి సంజయ్ చేసే ఆరోపణలన్నీ తొండి ఆరోపణలే...

- సమాధానం చెప్పలేక పక్కదారి పట్టించడం బండికి వెన్నతో పెట్టిన విద్య.
- మేము దిష్టి బొమ్మలు,ఫ్లెక్సీలు కాలబెట్టడం మొదలు పెడితే మీరు తట్టుకోలేరు.
- కాంగ్రెస్ పార్టీ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోం.
- సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్...



**కరీంనగర్,ఆగస్టు26(పిసిడబ్ల్యూ న్యూస్):** పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా పక్కదారి పట్టిస్తున్న కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ చేస్తున్న ఆరోపణలన్నీ తొండి ఆరోపణలే అని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. 42 శాతం రిజర్వేషన్ లో మైనారిటీలకు పది శాతం అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని,ఓట్ చోరీ జరుగుతుందంటే ఓటు వేసిన అందరినీ అవమానపరచినట్టని తప్పుడు ప్రచారం చేస్తున్నారని దేవుళ్లపై వ్యాఖ్యలు చేయకున్నా చేసినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఈ విధంగా సమాధానం చెప్పలేక తప్పుడు ప్రచారం చేయడం పక్క దారి పట్టించడం బండి సంజయ్ కుమార్ కు వెన్నతో పెట్టిన విద్య అని నరేందర్ రెడ్డి ఆరోపించారు.ఒక బీసీ నాయకుడు 45 సంవత్సరాలుగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ రాష్ట్ర అధ్యక్షుడైన మహేష్ కుమార్ గౌడ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీని బిచ్చగాళ్ల పార్టీ అని మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని దిష్టి బొమ్మలు ఫ్లెక్సీలు కాలపెట్టడం మేము మొదలు పెడుతే మీరు తట్టుకోలేరని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఇప్పటికైనా బండి సంజయ్ కుమార్ 42 శాతం రిజర్వేషన్,ఓట్ చోరి ఈ రెండు అంశాలపై ప్రజలకు మీ వైఖరి స్పష్టం చేయాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో ఎండి తాజ్ఉద్దీన్,జీడి రమేష్,పెద్దిగారి తిరుపతి,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,అస్థాపురం రమేష్, మేరాజ్ ఉద్దీన్,శభాన మహమ్మద్, ఊరడి లత,యనమల మంజుల,కిరణ్ రెడ్డి,మాసుం ఖాన్,తోట అంజయ్య,కొట్టే ప్రభాకర్, మామిడి సత్యనారాయణ రెడ్డి,ఇమ్రాన్,హనీఫ్ పాల్గొన్నారు.

## అందోల్ నియోజకవర్గ విద్యా సంస్థల బలోపేతంపై సమీక్షా సమావేశం

- మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో విస్తృత చర్చ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అందోల్ నియోజకవర్గంలోని విద్యా సంస్థల అభివృద్ధి, మౌలిక సదుపాయాల బలోపేతంపై మంగళవారం విస్తృత సమీక్ష నిర్వహించారు. అందోల్ మహిళా పాలిటెక్నిక్ కాలేజీలో జరిగిన ఈ సమావేశంలో, నియోజకవర్గంలోని పలు విద్యాసంస్థల పరిస్థితులను సమీక్షించి, అవసరమైన వసతుల కల్పనపై ప్రిన్సిపాల్‌లు, అధికారులతో చర్చించారు.**విద్యకు ప్రాధాన్యత – మౌలిక వసతుల బలోపేతం**మంత్రి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి, పాఠశాలలు, కళాశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం మౌలిక సదుపాయాలు పునాదిగా నిలుస్తాయని, అందుకే ప్రతి విద్యాసంస్థలో అవసరమైన సౌకర్యాలను సమకూర్చాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షలో పుల్కల్, అందోల్‌లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, అందోల్ మహిళా పాలిటెక్నిక్ కాలేజీ, శివ్వంపేట పాలిటెక్నిక్, సంగుపేటలో వ్యవసాయ పాలిటెక్నిక్ వంటి సంస్థల ప్రస్తుత పరిస్థితులు చర్చకు వచ్చాయి. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరంగా అడిగి తెలుసుకుని, అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.ఆక్సాన్ పల్లి, పోతుల బొగుడ, బస్వాపూర్‌లోని మోడల్ స్కూళ్లు, అలాగే సామాజిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న అందోల్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్, సింగూర్ బాలుర రెసిడెన్షియల్ స్కూల్‌లలోని సౌకర్యాల పరిస్థితులపై కూడా విస్తృత చర్చ జరిగింది. విద్యార్థులకు వసతి, ఆహారం, క్రీడా సదుపాయాల నాణ్యతను మరింత మెరుగుపరిచే దిశగా సూచనలు జారీ చేశారు.**బుదేరా మహిళా డిగ్రీ ,పీజీ కళాశాల అభివృద్ధి.** తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ మరియు పీజీ కాలేజ్ ఫర్ ఉమెన్, బుదేరా విద్యాసంస్థ ప్రాధాన్యంపై మంత్రి ప్రత్యేకంగా చర్చించారు. ఈ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, హాస్టల్లో వసతి సదుపాయాల పెంపు, డార్మెటరీ సౌకర్యాలు, డైనింగ్ హాల్ విస్తరణ, నూతన కిచెన్ పరికరాలు, ల్యాబ్ సామగ్రి వంటి అవసరాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

# పటాన్చెరులో ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జి ఎమ్ఆర్.

**మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం..**

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని గాంధీ పార్క్ సమీపంలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి.ప్రజలందరూ తప్పనిసరిగా మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని విజ్ఞప్తి చేశారు. పర్యావరణహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా చెరువులను కాలుష్యం నుండి కాపాడుకోవచ్చని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

దళారుల జోక్యం లేకుండా నేరుగా ప్రజలకు ఇసుక బజార్ నుండి ఇసుక సరఫరా.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నాణ్యమైన ఇసుకను అందించటమే లక్ష్యం

**● సాండ్ బజార్ ప్రారంభోత్సవం - ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన ఇసుక సరఫరా ● వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా పరిధిలో,ఆందోల్ నియోజకవర్గంలో,రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగుపేట జోగిపేట చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర మైనింగ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఇసుకను సరసమైన ధరలో అందించడం ప్రభుత్వ ప్రాధాన్య కర్తవ్యం. దళారుల బెడద లేకుండా,పారదర్శక పద్ధతిలో,నేరుగా ప్రజలకు ఇసుక అందించేందుకు ప్రభుత్వం సాండ్ బజార్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇసుక తరలింపు వాహనాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు కూడా నిర్వహించారు.ప్రతి 20 కిలోమీటర్ల పరిధిలో సాండ్ బజార్లు,ఆందోల్ నియోజకవర్గం సహా జిల్లాలో ప్రతి 20 కిలోమీటర్ల పరిధిలో ఒక సాండ్ బజార్ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీని వలన ప్రజలు తక్కువ దూరంలోనే అవసరమైన ఇసుకను సులభంగా పొందగలరని ఆయన పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణం,ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లాలో సహజసిద్ధమైన ఇసుక రీచ్‌లు లేవు. ఈ కారణంగా ఇక్కడి ప్రజలు ఇప్పటివరకు అధిక ధరలకు, మధ్యవర్తుల ద్వారా ఇసుక కొనుగోలు చేయవలసి వచ్చేది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సాండ్ బజార్లను ఏర్పాటు చేసింది. ఇకపై లబ్ధిదారులు, గృహనిర్మాణదారులు తక్కువ ధరలో, నాణ్యమైన ఇసుకను ఈ బజార్ల ద్వారా పొందవచ్చని మంత్రి తెలిపారు. ఇసుక కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయిందన్నారు. సాండ్ దళారుల బెడదను పూర్తిగా అరికట్టాలని మంత్రి స్పష్టం చేశారు. ఇసుక సరఫరా ప్రక్రియలో ఎవరైనా దళారుల మాదిరిగా వ్యవహరించినా, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనింగ్ కార్పొరేషన్, రెవెన్యూ, హౌసింగ్, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఇసుక సరఫరాను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం తరపున మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం లో ఇసుక కొరత సమస్య రాకూడదు. లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా,వారికి కావలసినంత ఇసుక సాండ్ బజార్లలో నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి అని మంత్రి అధికారులను ఆదేశించారు. సాండ్ బజార్ల ఏర్పాటు వలన స్థానిక కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. చిన్న కాంట్రాక్టర్లు, మేస్త్రీలు కూడా నాణ్యమైన ఇసుకను సులభంగా పొందగలరని అధికారులు తెలిపారు. ఇసుక సరఫరా ఆన్‌లైన్‌లోనూ పర్యవేక్షణ జరుగుతుందని, ఎవరైనా అక్రమ రవాణా చేస్తే వెంటనే గుర్తించి చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# ఆపదలో అండగా నిలుస్తున్న రాజనరసింహ ఫౌండేషన్ చైర్మన్ త్రిష రాజనరసింహ

**నిరుపేద కుటుంబానికి చెందిన సంద్రుగు దుర్గయ్య అంత్యక్రియలకు ఆర్థిక సహాయం.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా ఆందోళ్ నియోజకవర్గం టేక్మల్ మండల పరిధిలోని ఎల్లంపల్లి గ్రామం పంచాయతీ పోగులవెంకటాపూర్ గ్రామానికి చెందిన యువజన నాయకుడు సంద్రుగు మహేష్ తండ్రి సంద్రుగు చిన్న దుర్గయ్య ఇటీవల అనారోగ్యానికి గురైన విషయంలో రాజనర్సింహ ఫౌండేషన్ చైర్మన్,రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ కూతురు త్రిష రాజనరసింహ వారి కుటుంబానికి వైద్య ఖర్చులను చెల్లించి వారిని ఆదుకున్నారు. అనారోగ్యంతో దుర్గయ్య మంగళవారం ఉదయం మరణించిన వార్త తెలుసుకొని అంత్యక్రియల నిమిత్తం తక్షణ సహాయంగా పదిహేను వేల రూపాయలు అందించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి అండగా ఉంటామని త్రిషమ్మ తెలిపారు. ఫోన్ ద్వారా విషయం తెలపగానే తక్షణమే స్పందించి ఆర్థిక సాయం చేసిన త్రిషమ్మకి గ్రామ కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# గణేశుని నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** వినాయక చవితి పురస్కరించుకొని పటాన్చెరు పట్టణంలోని సాకి చెరువులో చేపడుతున్న నిమజ్జన ఏర్పాట్లను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం ఉదయం పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్తు, గజ ఈతగాళ్లు, క్రేన్ల ఏర్పాటు చేయడంతో పాటు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసే విగ్రహాలను చెరువులలో నిమజ్జనం చేస్తే జల కాలుష్యం ఏర్పడే ప్రమాదం ఉండటంతో.. గత కొన్ని సంవత్సరాలుగా సాకి చెరువు కట్టపై తాత్కాలికంగా గుంతలు తీసి నిమజ్జన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసి భక్తులు ఇందుకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఏఈ శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ సహిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** వినాయక చవితి సందర్భంగా సంగారెడ్డి జిల్లా పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. పటాన్చెరువు డివిజన్ పరిధిలోని గాంధీ థీమ్ పార్క్ వద్ద ఏర్పాటుచేసిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని డివిజన్ ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కెమికల్ రంగులతో చేసిన వినాయక విగ్రహాలు పర్యావరణానికి ఎంతో హాని చేస్తాయి, అలాగే నీటిలోని జీవులకు కూడా హానికరం కాబట్టి పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యతలో భాగంగా మనందరం మట్టితో చేసిన పర్యావరణ సహిత వినాయక విగ్రహాలనే పూజించాలని కోరారు. జిహెచ్ఎంసి తరపున ఉచితంగా అందిస్తున్న మట్టి వినాయక విగ్రహాలను ప్రజలందరూ తీసుకొని తమ ఇంట్లో మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎమ్ సి డిప్యూటీ కమిషనర్ సురేష్, జి హెచ్ ఎమ్ సి డాక్టర్ విజయ్, టిఆర్ఎస్ అధ్యక్షులు నాగరాజు యాదవ్, బండ్లగూడ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భరత్ కుమార్,పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఉన్న బంగారం దుకాణాలలో భద్రత పెంచాలి

**బంగారం దుకాణదారులతో భద్రత సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ**

**సిసి కెమెరాలను,వాల్ సెన్సార్ లను ఏర్పాటు చేసి,భద్రతను బలోపేతం చేయాలి**

**లైసెన్స్ ఆయుధాలు కలిగిన సెక్యూరిటీ ని నియమించుకోవాలి**

**అపరిచిత,అనుమానిత వ్యక్తుల నుండి బంగారం కొనుగోలు చేయరాదు**

**జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న బంగారం దుకాణాల భద్రతను మరింత బలోపేతం చేయడం కోసం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో సుమారు నూట యాభై మంది బంగారం దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని బంగారం దుకాణాలలో సీసీ కెమెరాలు,వాల్ సెన్సార్లు,అలారమ్ వ్యవస్థలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, లైసెన్స్ ఆయుధాలు కలిగిన సెక్యూరిటీని నియమించుకోవాలి అని సూచించారు. అపరిచిత లేదా అనుమానిత వ్యక్తుల నుండి బంగారం కొనుగోలు చేయరాదని, దొంగసొత్తుకు సంబంధించిన ఆనవాళ్లను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. దుకాణ భద్రత,ఆర్థిక లావాదేవీల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ఎటువంటి నిర్లక్ష్యం వహించవద్దని,జిల్లా పోలీసు అధికారుల ఫోన్ నెంబర్స్ కలిగి ఉండాలని, అత్యవసర సమయంలో డైల్ -100 కి ఫోన్చేయాలన్నారు. జిల్లాలో నేరాలను అరికట్టడంలో పోలీసులకు సహకరించాలని, భద్రతా చర్యలు ప్రతి ఒక్కరూ అమలు చేయాలని జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ దుకాణదారులను కోరారు. ఈ సమావేశంలో సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్,పటాన్ చెర్వు డిఎస్పీ ప్రభాకర్,సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్,ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్,వివిధ గోల్డ్ షాప్ లకు చెందిన సుమారు 150 మంది యజమానులు, గోల్డ్ స్మిత్ లు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతా






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** మొక్కలు నాటి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని 31,32 వార్డులో వనమహోత్సవం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు. మాజీ CDC చైర్మన్ విజేందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రామప్ప ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వార్డు ప్రజలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా మొక్కలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సూచించారు. కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా చెట్లు నాటాలని చింత ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ CDC చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,విఠల్ రెడ్డి,బత్తుల శ్రీనివాస్, నవీన్వార్డు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతపై ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా ఆందోళ్ నియోజకవర్గం లోని రైతులకు యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆందోల్ మాజీ ఎం ఎల్ ఏ క్రాంతి కిరణ్ ఆరోపించారు. నియోజకవర్గంలో పత్తి, వరి తో పాటు వివిద రకాల పంటల సాగు జరుగుతున్నా రైతుల అవసరాలకు తగ్గట్టు ఎరువులు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. మరి ముఖ్యంగా పుల్కల్,ఆందోల్,టేక్మాల్ మండలాల్లో వరి సాగు ఎక్కువగా వున్నప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందుచూపు లోపించడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు నానా అవస్థలు పడుతుంటే వారి బాధలు పట్టించుకోకుండా జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ పాత సాంక్షన్ లకు కొత్త కత్తెర పట్టుకుని రిబ్బన్లు కట్ చేసే పనిలో బిజీ అయిపోయారని ఆయన ఎద్దేవా చేశారు. జిల్లాలో కనీసం తన నియోజకవర్గం అయిన ఆందోల్ లో సైతం రైతుల బాధలను పట్టించుకునే పరిస్థితిలో మంత్రి దామోదర రాజనర్సింహ లేకపోవడం నియోజకవర్గ ప్రజలు దురదృష్టకరమని ఆయన అన్నారు. పొడవు పొడవు మాటలు మాట్లాడదాం ఆపేసి రైతులకు యూరియా సరియైన విధంగా అందేటట్టు చూడాలని క్రాంతి కిరణ్ డిమాండ్ చేశారు.

# రోడ్ల విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని గాంధీ సర్కిల్ నుండి గోనెమ్మ దేవాలయం వరకు చేపడుతున్న రహదారి విస్తరణ,సిసి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఒక కోటి 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో సిసి రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా రహదారిని విస్తరిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని పాత కాలనీలో నూతన సీసీ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మిస్తున్న ట్లు తెలిపారు. ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

● అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్






**మహబూబాబాద్ జిల్లా ఆగస్టు26(పి.సి.డబ్ల్యూ న్యూస్):** సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, మట్టి గణపతి లను పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, పోస్టర్ ఆవిష్కరించి, కలెక్టరేట్ ఉద్యోగులకు, సిబ్బందికి ప్రజలకు మట్టి గణపతుల విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ కాలుష్య నియంత్రణ కోసంప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసిన విగ్రహాల స్థానంలో మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని, కాలుష్యం నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు.అందులో భాగంగా కాలుష్య నియంత్రణ మండలి, ఉమ్మడి వరంగల్ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతిల విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, కాలుష్య నియంత్రణ మండలి సైంటిస్ట్ శ్రీకాంత్, డిఎం సప్లై కృష్ణవేణి, ఎస్ డబ్ల్యూ ఓ శివ భాస్కర్, పూర్ణ, కలెక్టరేట్ సిబ్బంది ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అలరించిన జిల్లా స్థాయి టీఎల్ఎం మేళా

● ఉపాధ్యాయులు రోల్ మోడల్‌గా

ఉండాలి : జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్







**మహబూబాబాద్, ఆగస్ట్.26(పి.సి.డబ్ల్యూ న్యూస్):** ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైందని, వారంతా విద్యార్థులకు, సమాజానికి రోల్ మోడల్‌గా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా కేంద్రంలోని అనంతారం మోడల్ స్కూల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్ టీఎల్ఎంను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను సందర్శించి, జిల్లాలోని వివిధ పాటశాలల ఉపాధ్యాయులు తయారు చేసిన టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్ టీఎల్ఎంను పరిశీలించారు. ఈ టీఎల్ఎం మేళా లో 18 మండలాల నుండి తెలుగు ఇంగ్లీష్ గణితం ఈవీఎస్ లో దాదాపు 180 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎగ్జిబిట్లను పరిశీలించి మాట్లాడుతూ విద్యార్థులు నేర్చుకోవడానికి సహాయపడేలా ఉపాధ్యాయులు రూపొందించిన ఈ మెటీరియల్‌ను పాఠశాలలో బోధన నాణ్యతను, ఉపాధ్యాయులు విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బోధనా పద్ధతులను ఎలా ఉపయోగిస్తున్నారో పరిశీలించారు. జిల్లాస్థాయిలో పాల్గొన్న ఎగ్జిబిట్లలో ఉత్తమమైన 8 టిఎల్ఎం లను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరిగింది.అనంతరం పాటశాలలోని చుట్టూ పరిసరాలను పరిశీలించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. కలెక్టర్ విద్యార్థులతో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే వరకు చదవాలన్నారు. ఈ సందర్శనలో జిల్లా విద్యాధికారి డా.రవీందర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఏ ఎం ఓ ఆజాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పలు సామాజిక అంశాలపై పోలీస్ జాగృతి కళా బృందం వారు ఆలపించిన పాటలు ప్రతి ఒక్కరిని ఆలోచింప చేసాయి




**వరంగల్, ఆగస్ట్ .26(పి.సి.డబ్ల్యూ న్యూస్):** వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ , ఆదేశాల మేరకు మధ్యాహ్నం 1:30 గంటల నుండి 3:00 గంటల వరకు, ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ కృష్ణా జూనియర్ కాలేజ్ సైబర్ క్రైమ్ గిరికుమార్ మాట్లాడుతూ సైబర్ మోసాల బారిన పడవద్దని, అలాగే చదువుపై శ్రద్ధ పెట్టాలని మరియు రోడ్డు ప్రమాదాలు,డయల్100,షీ టీమ్స్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్,గురించి వివరిస్తు తల్లితండ్రులు చెప్పిన మాట వినాలని, ఆడ పిల్లలు ధైరంగా ఉండాలి.అపదలలో డయల్ 100 కి కాల్ చేయాలని, సైబర్ మోసాలకు గురైతే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి ఫోన్ చేయాలని సైబర్ క్రైమ్ గిరికుమార్ తెలియజేసారు. , పలు సామాజిక అంశాలపై పోలీస్ జాగృతి కళా బృందం వారు ఆలపించిన పాటలు ప్రతి ఒక్కరిని ఆలోచింప చేసాయి. ఈ కార్యక్రమానికి ఇంతేజార్ గంజ్, షూకూర్, నీలోజు వెంకటేశ్వర్లు,సైబర్ క్రైమ్ చరణ్ ,కాలేజ్ ప్రిన్సిపాల్ హరిక్రిష్ణ ,కో ఆర్డినేటర్స్ వనమాల , ప్రవల్లిక ,అధ్యాపక బృందం, బ్లూ కోట్ కానిస్టేబుల్స్ ఆఫీసర్స్,కళా బృందం ఇంచార్జి ఉమెన్ నాగమణి ,సభ్యులు, హెడ్ కానిస్టేబుల్స్ ,విలియమ్,వెంకటేశ్వర్లు, రత్నయ్య, పూల్ సింగ్, హెూమ్ గార్డ్స్ శ్రీనివాస్, నారాయణ,విక్రమ్ రాజు, చిరంజీవి,కాలేజ్ స్టూడెంట్స్ (గర్ల్స్) ఇతరులు, మొత్తం 200 మంది పాల్గొన్నారు.

# ఉత్తమ వ్యక్తులుగా తీర్చిదిద్దిన గురువు రుణం తీర్చలేనిది

● మా గురువర్యులు రాజనర్సయ్య ఫిట్‌నెస్, క్రమశిక్షణ ప్రతిఒక్కరికీ ఆదర్శం: ఇంటెలిజెన్స్ ఎస్పీ రమేష్





**ఖమ్మం, ఆగస్టు 26 (పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** ఉత్తమ వ్యక్తులుగా తీర్చిదిద్దిన గురువుల రుణం ఎప్పటికీ తీర్చలేనిదని ఇంటెలిజెన్స్ ఎస్పీ రమేష్ అన్నారు. రిటైర్డ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ డోలీ రాజనర్సయ్య 86వ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఖమ్మం ఖానాపురం హవేలీ మినీ ట్యాంక్‌బండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రమేష్ మాట్లాడుతూ... నిరంతరం ప్రజలతో కలిసి ఉంటే వృద్ధాప్య ఛాయలు రావు అంటూ రిటైర్డ్ తర్వాత కూడా వ్యాయామం చేయడం వల్ల అనారోగ్య సమస్యలు దరిదాపుల్లోకి కూడా రావని ఇప్పటి తరానికి గురువర్యులు 86 ఏళ్ల డోలి రాజనర్సయ్య ఆదర్శంగా నిలుస్తున్నారని ఇంటెలిజెన్స్ ఎస్పీ రమేష్ పేర్కొన్నారు. తన గురువు అయిన రాజనర్సయ్య ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని, నిత్యం వాకింగ్ చేస్తూ ఫిట్నెస్ గా ఉంటున్నారన్నారు. తాను ములుగు జిల్లా వెంకటాపురంలో రాజనర్సయ్య వద్ద చదువుకున్నానని గుర్తు చేసుకున్నారు. తమలాంటి ఎంతోమంది విద్యార్థులను ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దినందుకు గురువును ఆయన కొనియాడారు. డోలీ రాజనర్సయ్య ఫిట్‌నెస్, క్రమశిక్షణ ప్రతి ఒక్కరిరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాకర్ ఆలేటి శ్రీనివాసరావుతో పాటు సుమారు 100 మంది వాకర్స్ పాల్గొన్నారు. అనంతరం ట్యాంక్‌బండ్ వద్ద మొక్కలు నాటారు.

# బస్సు సర్వీసును కాపాడుకోండి - ప్రజల అవసరాలు తీర్చుకోండి

● నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే

● తొర్రూరు, మడూరు,ఉప్పరగూడెం,పెద్ద వంగర, జగద్గిరిగుట్ట





**తొర్రూరు ప్రతినిధి,ఆగస్టు26(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు టి జి ఎస్ ఆర్ టి సి బస్టాండ్ నుండి జగద్గిరిగుట్టకు నూతన బాక్స్ సర్వీస్ ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. ఈ బస్సు ఉదయం తొర్రూరు బస్టాండ్ నుండి 8:30 కు ప్రారంభం అయి మడూరు, పెద్దవంగర మండలం ఉప్పరగూడెం నుండి పెద్దవంగర చేరుకొని తిరుమలగిరి,మోత్కూర్ ద్వారా జగద్గిరి గుట్టకు చేరుతుంది. గత రెండు సంవత్సరాల క్రితమే ఈ బస్సును ప్రారంభించాలని ప్రతిపాదించినప్పటికీ కూడా ఆదరించే వారు ఎవరూ లేకపోవడంతో ఈ మార్గం ద్వారా నడపలేకపోయారు. పెద్దవంగర మండలం ఏర్పడిన అనంతరం ప్రధాన రహదారికి నాలుగు కిలోమీటర్ల దూరంలో పెద్దవంగర ఉండటం మండల కేంద్రం నుండి వరంగల్,పాలకుర్తి వెళ్లాలి అని అనుకునే వారికి తోరూర్ వచ్చి వెళ్ళటం అంటే ఎంతో ఇబ్బందికరంగా మారేది. పెద్దవంగర మండలం ఏర్పడిన అనంతరం ఉప్పరగూడెం ద్వారా మడూరు- పాలకుర్తి రహదారికి కలుపుతూ గత ప్రభుత్వంలో ఈ రహదారిని ఏర్పాటు చేశారు. ఈ మార్గం ద్వారా పెద్ద వంగరం నుండి వరంగల్,పాలకుర్తి వెళ్లేవారికి మార్గం సుగమం అయింది. ఉప్పరగూడెం,పెద్ద వంగర ప్రజలు ప్రయాణించాలంటే బస్సు మార్గం ఉన్నప్పటికీ బస్సులు లేకపోవడంతో నిరాశకు గురయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన అనంతరం ఉప్పరగూడెం పెద్ద వంగర ప్రజలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలిసి బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆర్టీసీ అధికారులతో చర్చించి తొర్రూర్ నుండి మడూరు,ఉప్పరగూడెం,పెద్దవంగర, జగద్గిరిగుట్ట వెళ్లేందుకు నూతన బస్సు సర్వీస్ ప్రారంభించారు. బస్సులో ప్రారంభించినందుకు ఆ మార్గం గుండా వెళ్లే ప్రతి గ్రామస్తులు కూడా ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు. బస్సును ఆదరించండి ప్రజల అవసరాలు తీర్చుకోండి అని టీజిఎస్ ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ పద్మావతి పేర్కొన్నారు. ఉప్పరగూడెం ప్రజల కోరిక మేరకు ప్రారంభించిన ఈ బస్సును ప్రజాధరణతో జగద్గిరిగుట్ట కు వెళ్లే ప్రయాణికులు ఉన్నప్పుడే బస్సును నడిపి అవకాశాలుంటాయని ప్రజాధరణ లేని సమయంలో బస్సు సర్వీసును రద్దు చేయడం కూడా జరగవచ్చు అని ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు?. ఎమ్మెల్యే మాట నిలబెట్టండి, బస్సు ప్రతినిత్యం నడిచే విధంగా ఏర్పాటు చేసుకోండి.

# తప్పుడు ప్రచారం చేస్తున్న వార్త పూర్తిగా అవాస్తవం

● వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల




**మహబూబాబాద్ జిల్లా ఆగస్టు26(పి.సి.డబ్ల్యూ న్యూస్):** వివిధ సామాజిక మాధ్యమాలలో తొక్కిసలాటలో గాయపడిన వృద్ధ రైతు అజ్మీర లక్య సంఘటనపై తెలంగాణ మానవ హక్కుల కమిషన్ సీరియస్ అని, కలెక్టర్ పై కేసు నమోదు అని, సదరు రైతు గాయపడ్డాడని, కమిషన్ కేసు నమోదు చేసి కలెక్టర్పై సీరియస్ గా ఉందని తప్పుడు ప్రచారం వైరల్ అవుతుంది, రైతు యూరియా తీసుకునే క్రమంలో ఎలాంటి తొక్కిసలాటలు గాని ఏమి జరగలేదు, సదరు రైతుకు ఇదివరకే అనారోగ్యంతో ఉన్నందున తనకు తానుగా తులి కింద పడిపోవడం జరిగింది.అందుకు సంబంధిత యూరియా పంపిణీ కేంద్రం నిర్వాహకులు సీసీ కెమెరా వీడియో క్లిప్పింగ్స్ ఇందు వెంట జతపరిచనైనది,రైతుకు సంబంధించి నివేదికలు సమర్పించ నైనది.కొంతమంది దురుద్దేశపూర్వకంగా వివిధ సామాజిక మాధ్యమా లలో తప్పుడు ప్రచారం చేస్తున్న వార్త పూర్తిగా అవాస్తవమని, నిరాధారమైనవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## వినాయక విగ్రహ ప్రతిమలను పంపిణీ చేసిన సొల్లు అజయ్ వర్మ...



**మానకొండూర్,ఆగస్టు26(పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూరు మండల కేంద్రంలో మంగళవారం రోజున వినాయక ప్రతిమలను బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను హిందూ బంధువులు అందరూ మరింత ఘనంగా నిర్వహించుకోవాలనే ఉద్దేశంతో, పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.హిందూ ప్రజల ప్రథమ ఆరాధ్య దైవమైన శ్రీ విఘ్నేశ్వర స్వామి నవరాత్రి వేడుకల ఉత్సవాలు కన్నుల పండుగ గా నిర్వహించుకోవాలని ఆకాంక్షిస్తూ, హిందువులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్, ఆగస్టు26(పీసీడబ్ల్యూ న్యూస్):** తూర్పు నియోజకవర్గ ప్రజలకు,మరియు గణపతి భక్తులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. విఘ్నేశ్వరుడు ప్రతి ఇంటిలో సుఖశాంతులు, ఐశ్వర్యం నింపాలని, రాష్ట్రానికి అభివృద్ధి, ప్రజలకు ఆనందం కలగాలని కోరుకుంటున్నాను.గణనాథుడు మన అందరి కష్టాలను తొలగించి, సమృద్ధిని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. పర్యావరణానికి హాని కలగకుండా, పర్యావరణహిత విగ్రహాలను ప్రతిష్టించి, ఉత్సవాలను సద్భావ-నతో జరుపుకుందాం. వరంగల్ తూర్పుమాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ అన్నారు.

## మెదక్ జిల్లా పాపన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా, ఆగస్టు26(పీసీడబ్ల్యూ న్యూస్):** మెదక్ జిల్లా పాపన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంసిబ్బంది హాజర పట్టిక ఓపి రిజిస్టర్ మందుల స్టాక్ రిజిస్టర్ పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచన చేసిన కలెక్టర్ ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులు పని చేయాలని అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులతో మర్యాదగా మెలుగుతూ మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు సీజనల్ వ్యాధులకు ప్రజలకు వ్యాప్తి చెందకుండా. జ్వర సర్వే పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.పాపన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేసిన తాజ్ దాబా నిర్వాహకులు ఖమర్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని కొండాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఇరవై మంది విద్యార్థులకు ఆటల దుస్తులు పంపిణీ చేసిన స్థానిక తాజ్ దాబా హెూటల్ నిర్వాహకులు ఖమర్.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఖమర్ ను ప్రత్యేకంగా అభినందించారు. దాతల సేవలు మారువలేనివి అని, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కి కృషి చేస్తున్న దాతల సేవలు గొప్పవని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ యువకులు, పాల్గొన్నారు.

# దొంగ ఓట్లను తొలగించి అసెంబ్లీ ఎన్నికలకు వెళదామా?



**ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా**

**కాంగ్రెసోళ్లు కన్పిస్తే రాళ్లతో కొట్టేంత కోపంతో ప్రజలున్నారు**

**ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్న పార్టీ కాంగ్రెస్**

**20 నెలల పాలనలో పంచాయతీలకు పైసలియ్యని ఏకైక పార్టీ కాంగ్రెస్సే**

**పంచాయతీలకు నిధులిస్తోంది కేంద్ర ప్రభుత్వమే**

**కేంద్ర నిధుల కోసమే లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలనుకుంటున్నారు**

**వార్డు సభ్యుడిగా కూడా గెలవలేని మహేశ్ గౌడ్ కు దొంగ ఓట్ల గురించి ఏం తెలుసు?**

**దొంగ ఓట్లతో గెలిచాననడమంటే కరీంనగర్ ప్రజలను అవమానించినట్లే**

**మహేశ్ గౌడ్‌ను చూస్తే గజినీ సినిమా గుర్తుకొస్తుంది**

**వాస్తవాలు తెలియకుండా మాట్లాడే మూరు?లు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు**

**కరీంనగర్ టౌన్ ఆగస్టు 26(పిసిడబ్ల్యూ న్యూస్):** దొంగ ఓట్లతో బీజేపీ నేతలు గెలిచారంటూ పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ఆరోపణలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. "అధికారంలోకి ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కాబట్టి వెంటనే దొంగ ఓట్ల జాబితాను బయటపెట్టండి. ఆ దొంగ ఓట్లను తొలగించాలని ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాయండి. ఆ తరువాత అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికల్లో వెళ్లండి. ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా. దీనికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమా?"అంటూ సవాల్ విసిరారు. పార్లమెంట్ ఎన్నికల్లో 2 లక్షల 25 వేల భారీ మెజారిటీతో గెలిపిస్తే దొంగ ఓట్లంటూ కరీంనగర్ ప్రజలను కాంగ్రెస్ అవమానిస్తోందని మండిపడ్డారు. ఈ దేశంలో 20 నెలల పాలనలో పంచాయతీలకు నయాపైసా ఇయ్యని పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ మాత్రమేనని విమర్శించారు. పంచాయతీలకు అప్పుడైనా, ఇప్పుడైనా నిధులిస్తోంది కేంద్ర ప్రభుత్వమేనన్నారు. ఆ కేంద్ర నిధుల కోసమే లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించుకుంటున్నారే తప్ప ఎన్నికలు జరపాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ కు లేనేలేదని అన్నారు. ఈరోజు కరీంనగర్ వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ను మీడియా ప్రతినిధులు కలిసి మహేశ్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించగా స్పందిస్తూ మహేశ్ గౌడ్ పైనా, కాంగ్రెస్ నేతలపైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏమన్నారంటే...మహేశ్ గౌడ్ పై నాకు వ్యక్తిగత కక్ష లేదు. ఆయన ఏం మాట్లాడారో ఆయనకే తెలియనట్లుంది. ఒక్కసారైనా వార్డు మెంబర్ గానో, ప్రజాప్రతినిధిగానో గెలిచి ఉంటే ఓట్ల చోరీ సంగతి తెలిసేది. ఆయన ఒక్కసారి కూడా వార్డు మెంబర్ గా కూడా గెలవని వ్యక్తి. ఓట్ల చోరీ సంగతి ఆయనకేం తెలుసు? కరీంనగర్ లో ఒక ఓటు వేసి జగిత్యాలలో మరో ఓటు చొప్పదండిలో ఇంకో ఓటు వేయడం సాధ్యమైతదా? ఆయన ఎట్లా మాట్లాడతారు? నన్ను కరీంనగర్ ప్రజలు 2 లక్షల 25 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించారు. ఆయనేమో దొంగ ఓట్లతో గెలిచారని చెప్పి కరీంనగర్ ప్రజలను అవమానిస్తున్నారు. నేను సవాల్ చేస్తున్నా. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కదా. దొంగ ఓట్ల జాబితాను బయటపెట్టి వాటిని తొలగించాలని ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాయండి. ఆ తరువాత అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు వెళ్దాం. ఒకవేళ కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా. కాంగ్రెస్ నేతలు ఊళ్లలోకి పోతే రాళ్లతో కొట్టేంత కోపంతో జనం ఉన్నారు. గ్రామ పంచాయతీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పైసా అయినా ఇచ్చిందా? నాకు తెలిసినంత వరకు 20 నెలల పాలనలో పంచాయతీలకు ఒక్కపైసా కూడా ఇయ్యని పార్టీ కాంగ్రెస్ పార్టీ. రేపు పంచాయతీ ఎన్నికలు సైతం కేంద్ర నిధుల కోసమే నిర్వహిస్తున్నారే తప్ప ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనే కాంగ్రెస్ కు లేదు. పంచాయతీలకు నిధులు ఇస్తోంది కేంద్ర ప్రభుత్వమే.మహేశ్ గౌడ్ ను చూస్తే గజిని సినిమా గుర్తుకొస్తుంది. హీరోకు 15 నిమిషాలకు మించి ఏదీ గుర్తుండదు. మహేశ్ గౌడ్ కూడా గజనీ లెక్క తయారైండు. ఆయనే నన్ను బీసీ అన్నడు. బండి సంజయ్ బీసీ కాబట్టే బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తొలగించారని మాట్లాడిండు. ఇప్పుడు మళ్లీ ఆయనే నన్ను దేశ్ ముఖ్ అని అంటున్నడు. ఆయన ఏం మాట్లాడుతున్నడో ఆయనకే అర్థం కావడం లేదు. బీసీ అంటూ బీసీ నాయకుడినే విమర్శిస్తారు. బీసీ రిజర్వేషన్ల అని చెప్పి ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తారు. బీసీని ఉప రాష్ట్రపతి చేస్తే ఆయనను ఓడగొట్టాలని చూస్తరు. ఓడిపోతారని తెలిసి రెడ్డి అభ్యర్థిని ఉపరాష్ట్రపతి బరిలో దింపుతున్నారు. చివరకు ఆ సామాజికవర్గం వాళ్లు కూడా కాంగ్రెస్ ను తిడుతున్నరు.కరీంనగర్ లో చాలా మంది మైనారిటీ ఇండ్లలో వందల కొద్ది దొంగ ఓట్లున్నాయి. వాటిని తొలగించాలని మాజీ మేయర్ సునీల్ రావు ఫిర్యాదు చేశారు. మైనారిటీ ఓట్లు ఏ పార్టీలకు పడతాయో మీకు తెలుసు. ఆ దొంగ ఓట్లు వేసుకున్నా గెలవలేకపోయిన పార్టీ కాంగ్రెస్. దొంగ ఓట్లతో గెలవాలనుకుంటే 8 ఎంపీ సీట్లు మాత్రమే బీజేపీ ఎందుకు గెలుస్తుంది. మొత్తం ఎంపీ స్థానాలను గెలుచుకునే వాళ్లం కదా? కర్నాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎట్లా అధికారంలోకి వస్తుంది? గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 8 ఎమ్మెల్యే సీట్లు మాత్రమే ఎందుకు వస్తాయి? నేను దొంగ ఓట్లతో గెలిచి ఉంటే ఎన్నికలైపోయిన వెంటనే ఎలక్షన్ కమిషన్ కు ఎందుకు ఫిర్యాదు చేయలేదు? ఇంగిత జానం లేకుండా మాట్లాడితే ఎట్లా? నాకు తెలిసినంత వరకు ఆయనకు (మహేశ్ గౌడ్) భద్రత ఇవ్వడం లేదట. బండి సంజయ్ ను తిడితే బీజేపీ నాయకులు ధర్నాలు చేసి అడ్డుకుంటారు. ఆందోళనలు చేస్తారు కాబట్టి అప్పుడైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తనకు భద్రతను పెంచుతుందనే ఉద్దేశంతోనే ఆయన మాట్లాడినట్లు కన్పిస్తోంది. మతం పేరు చెప్పి ఓట్లు అడిగే బిచ్చగాళ్లు బీజేపీ నాయకులని ఆయన అంటుంటే నవ్వొస్తుంది. ఎన్నికలున్నా లేకున్నా హిందూ సమాజం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం బరాబర్ బీజేపీ కొట్లాడతది. భైంసాలో పేద హిందువుల ఇంగ్లను తగలబెట్టినప్పుడు ఈ కాంగ్రెసోళ్లు ఎటు పోయారు? గోహత్యలు జరుగుతుంటే ఎటు పోయారు? అనేక మంది హిందువులపై పీడీ యాక్టులు పెట్టి వేధిస్తుంటే ఎందుకు మాట్లాడటం లేదు? మక్కా యాత్రకు పోయే ముస్లింలకు డబ్బులిచ్చి అన్ని సౌకర్యాలిచ్చి పంపుతున్నారు. అయ్యప్ప భక్తులను పట్టించుకోరు. చివరకు గణేశ్ ఉత్సవాలు జరుపుకోవాలంటే రోడ్డుకు అడ్డం ఉందని, సౌండ్ పెట్టొద్దని, ర్యాలీలు చేయొద్దంటూ రకరకాల షరతులు పెడుతూ ఇబ్బంది పెడుతున్నరు. మేం బరాబర్ గణేశ్ ఉత్సవాల్లో సౌండ్ పెడతాం. చట్టానికి లోబడి ఉత్సవాలు జరుపుకుంటాం. ఓట్ల కోసం బిచ్చమెత్తుకునే బతుకు కాంగ్రెస్ దే. ఎన్నికలొస్తున్నయంటే టోపీలు పెట్టుకుని మసీదులకు పోయి ప్రార్థన చేస్తున్నట్లు నటించడమే కాదు జీవించే పార్టీ కాంగ్రెస్. ఇఫ్తార్ విందులిస్తూ నటించేది కాంగ్రెస్ నేతలు. సనాతన ధర్మం, హిందు ధర్మ పరిక్షణ కోసం మాట్లాడితే బిచ్చమెత్తుకున్నట్లా? అట్లయితే నేను చెబుతున్నా..నేను కరీంనగర్ ఎంపీగా గెలిచానంటే అది హిందూ ఓట్లతోనే. ఆ విషయాన్ని బరాబర్ చెబుతా. గల్లా ఎగరేసుకుని గర్వంగా చెబుతా తెలంగాణలోనూ హిందూ ఓటు బ్యాంకును తయారు చేస్తాం. కేంద్ర హోం బాధ్యతలు చూస్తున్న బండి సంజయ్ రోహింగ్యాలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని కొందరు అవగాహన లేని ఫాల్తుగాళ్లు మాట్లాడుతున్నరు. రోహింగ్యాలు 2014కు ముందు ఇతర దేశాల నుండి అక్రమంగా వలస వచ్చారు. అప్పుడు అధికారంలోకి ఉన్నది కాంగ్రెస్సే. మోదీ ప్రభుత్వం వచ్చాక అక్రమ వలసను నిరోధించేందుకు సరిహద్దు ప్రాంతాల్లో ఫెన్సింగ్ నిర్మిస్తోంది. లా అండ్ ఆర్డర్ రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉంటోంది. రోహింగ్యాలను పంపాలని చెబుతుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు సహకరించలేదు. పైగా ఓటు బ్యాంకు కోసం ఓటర్ కార్డులిచ్చి, రేషన్ కార్డులిచ్చి, ఇండ్లు ఇచ్చి వాళ్లను పెంచి పోషిస్తున్నరు. పాకిస్తాన్ నుండి వచ్చి రోహింగ్యాలు ఇండియాకు, పాకిస్తాన్ కు యుద్ధం జరిగితే ఎవరికి మద్దతిస్తారు? పాకిస్తాన్ కు మద్దతిచ్చే వాళ్లను ఓటు బ్యాంకు కోసం పెంచి పోషిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏమనాలి? కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక అక్రమ వలసలు లేకుండా నిరోధిస్తున్నాం. పాస్ పోర్టు, వీసా గడువు ముగిసిన తరువాత విదేశీయులందరినీ వాళ్ల దేశాలకు పంపిస్తున్నాం. ఇది తెలియని మూరు?లు బండి సంజయ్ కేంద్ర మంత్రిగా ఉన్నారు కదా...ఆయనెందుకు రోహింగ్యాలపై చర్యలు తీసుకోలేదంటూ మూర?ంగా మాట్లాడుతున్నరు. వాళ్లు ఈ ముందు ఈ విషయాలు తెలుసుకుంటే మంచిది.

# మోడీ గిఫ్ట్ పేరుతో ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమం...












**- సైకిల్ గిఫ్ట్ తో ఉబ్బితబ్బిబ్బైన విద్యార్థులు.**

**- భావోద్వేగంతో ఆనందభాష్పాలు రాల్చిన బూస అర్చన.**

**- నేను ఎంపీగా గెలవడానికి పిల్లలే కారణమని చెప్పిన బండి సంజయ్.**

**- ఓట్లేసింది పెద్దలే అయినా... ఓటేయించింది మాత్రం పిల్లలే.**

**- సైకిళ్ల పంపిణీతో టెన్త్ లో డ్రాపవుట్స్ రేట్ తగ్గుతోంది.**

**- త్వరలోనే 9వ తరగతి విద్యార్థులకూ సైకిళ్లను అందించాలని యోచిస్తున్నా.**

**- మానకొండూరులో టెన్త్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**కరీంనగర్ జిల్లా,ఆగస్టు26(పీసీడబ్ల్యూ న్యూస్):** "సంజయన్నా... మాది నిరుపేద కుటుంబం. తండ్రి తాగుడకు బానిసైండు. అమ్మ కూలీ పనిచేస్తుంది. తినడానికే ఇబ్బంది పడుతున్నాం. అట్లాంటి మాకు ఇంత పెద్ద సైకిల్ గిఫ్ట్ ఇచ్చారు. ఏమిచ్చి మీ రుణం తీర్చుకోవాలి?" అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎదుట మానకొండూరు నియోజకవర్గంలోని తాడికల్ గ్రామానికి చెందిన టెన్త్ క్లాస్ విద్యార్థిని బూస అర్చన ఆనంద భాష్పాలు రాలుస్తూ చెప్పిన మాటలివి, ఈరోజు మానకొండూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'మోదీ గిఫ్ట్' పేరుతో నిర్వహించిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా "మోదీ గిఫ్ట్" పేరుతో బండి సంజయ్ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్చన సంతోషంతో తీవ్ర భావోద్వేగానికి గురై పై విధంగా స్పందించారు. అర్చన ఒక్కతే కాదు టెన్త్ క్లాస్ చదువుతూ సైకిళ్లు అందుకున్న విద్యార్థుల ఆనందానికి హద్దుల్లేకుండా పోయాయి. సైకిళ్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా మానకొండూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి తోపాటు జిల్లా అదనపు డీఈవో, ఏసీపీ, ఎమ్మార్వో, ఎంపీడీవో తోపాటు బీజేపీ జిల్లా కరీంనగర్, పెద్దపల్లి అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, సంజీవరెడ్డి, కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ "నాకు ఓట్లేసింది ఓటర్లే కానీ నాకు ఓటేయించింది మాత్రం పిల్లలే. ఓటేయించిన మీ కోసం ఏదైనా చేయాలనే ఉద్దేశంతోనే సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. ప్రజా సంగ్రామ యాత్ర సందర్భంగా నిర్మల్ లోని ఓ ఊరిలో ఒక పిల్లవాడు సైకిల్ లేక స్కూల్ వెళ్లకుండా ఇంట్లోనే ఉంటే అతనిని పిచ్చివాడిగా ముద్రవేశారు. ఆ పిల్లవాడిని కదిలిస్తే సైకిల్ పై ఉన్న ఆకాంక్ష తెలిసింది. అట్లాగే పాదయాత్రలో పిల్లలు బడికి వెళ్లకుండా కాళ్లకు చెప్పుల్లేకుండా తిరుగుతూ పడ్డ బాధలను కళ్లారా చూసిన. పేద విద్యార్థుల కష్టాలులు తీర్చేందుకు శక్తివంతన లేకుండా క్రుషి చేస్తా. అందులో భాగంగానే టెన్త్ క్లాస్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. డ్రాపవుట్స్ తో స్కూళ్లలో డ్రాపవుట్స్ తగ్గిపోతోంది. త్వరలోనే 9వ తరగతి చదువుకునే విద్యార్థులకు సైతం సైకిళ్లను పంపిణీ చేయాలని యోచిస్తున్నా."అని తెలిపారు. **సైకిల్ పంపిణీ ఆలోచన ఎందుకొచ్చిందంటే...** "ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో పాదయాత్ర చేస్తున్న సమయంలో నిర్మల్ నియోజకవర్గంలోని ఓ ఊరికి వెళ్లి కూలీలను కలిసిన. ఆ పక్కనే ఉన్న గుడిసెను చూసిన. అది కూలిపోయే గుడిసె. ఆ ఇంట్లో ముసలమ్మ, ఓ మానసిక వికలాంగుడైన బాలుడు ఉన్నాడు. స్కూల్ కు వెళ్లడం లేదని అతనిని పిచ్చోడిగా ముద్ర వేశారు. కానీ ఆ బాబును చూస్తే చాలా యాక్టివ్ గా కన్పించిండు. అతనిని పిలిచి నువ్వు స్కూల్ కు పోవాలంటే ఏం చేయాలి? నీ ఫ్రెండ్స్ ఎవరు? అని అడిగిన. అప్పుడు సార్ నా ఫ్రెండ్స్ అందరి దగ్గర సైకిళు ‌న్నాయి. నేను సైకిల్ తొక్కాలని వెళితే దగ్గరకు రానీయడం లేదు. అందుకే నాకు స్కూల్ కు వెళ్లాలన్పించడం లేదు. అని అంటే సైకిల్ ఇప్పిస్తే స్కూల్ కు వెళతావా? అని అడిగితే ఎగిరి గంతేసి వెళతానని చెప్పారు. నేను వెంటనే సైకిల్ షాపుకు తీసుకుని సైకిల్ ఇప్పించా. అప్పటి నుండి ఆ అబ్బాయి రెగ్యులర్ గా స్కూల్ కు వెళుతున్నాడు. ఆ పిల్లవాడి ఆనందం చూశాక సైకిళ్లను పంపిణీ చేయాలనే ఆలోచన వచ్చింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచనతో అది కార్యరూపం దాల్చింది" అని బండి సంజయ్ తెలిపారు. **నేను పేద కుటుంబం నుండే వచ్చిన విద్యార్థుల కష్టాలు తెలుసు** "ప్రజాసంగ్రామ యాత్రలో చాలా మంది పిల్లలకు చెప్పులు లేకుండా ఎండలో నడిచి వెళ్లడం చూసిన. దాదాపు 10 వేల మందికి చెప్పులు కొనిచ్చిన. పేదరికం ఎంత దారుణంగా ఉందో నాకు తెలుసు. కళ్లారా చూసిన. ఆ బాధలు అనుభవించిన. నేను కూడా పేద కుటుంబం నుండే వచ్చిన. శిశు మందిర్ స్కూలులో చదువుకున్నా. మా నాన్న టీచర్. కష్టపడి మమ్ముల్ని చదివించారు. ఇయాళ మిమ్ముల్ని చూసుకోవడానికి నరేంద్రమోదీ ఉన్నారు. కానీ ఆనాడు మమ్ముల్ని ఎవరూ పట్టించుకోలేదు. నాకు తెలుసు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు స్కూల్ కు వెళ్లాలంటే ఇంటి నుండి చాలా దూరం నడిచి వెళ్తున్నారని. ఆటోలు, బస్సుల్లో వెళదామంటే పైసలుండవు. సొంతంగా బండి కొనే స్థోమత ఉండదు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ పిల్లలకు స్పెషల్ క్లాస్ లు ఉంటాయి. దీంతో చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సైకిళ్ల పంపిణీని చేపట్టినం. ఈ సైకిళ్ల పంపిణీ కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్, చొప్పదండి, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాల్లో పూర్తయింది. ఈరోజు వేములవాడ, మానకొండూరు నియోజకవర్గాల్లో పంపిణీని ప్రారంభిస్తున్నం. సైకిళ్ల పంపిణీపై దేశవ్యాప్తంగా సానుకూల చర్చ జరుగుతోంది. సైకిళ్లు అందుకున్న విద్యార్థులు చాలా సంతోషంగా ఉన్నారు. సమయానికి క్లాసులకు హాజరవుతున్నారు. డ్రాపవుట్స్ తగ్గుతోంది."అని పేర్కొన్నారు. **విద్యారంగ అభివృద్ధికి మోదీ ప్రత్యేక క్రుషి** "విద్యపట్ల మోదీ ప్రభుత్వానికి ఎంతో చిత్తశుద్ధి ఉంది. యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్‌లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728 కోట్లు మాత్రమే కేటాయిస్తే ఈ ఒక్క ఏడాదే(2025 26) 1 లక్షా 28 వేల 650 కోట్ల రూపాయలు కేటాయించింది. మోదీ 11 ఏళ్ల పాలనలో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8 లక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశారు. మోదీ ప్రభుత్వం వచ్చాక విద్యా రంగంలో వచ్చిన మార్పులను ఒక్కసారి గమనించండి. భేటీ బచావో భేటీ పడావో, సమగ్ర శిక్షా అభియాన్ సహా కేంద్రం విద్య కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను, నవోదయ, ఏకలవ్య, సైనిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నారు."అని తెలిపారు. **లక్ష్యాన్ని ఎంచుకోండి తల దించుకుని చదవండి** "విద్యార్థులంతా ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఎంచుకోవాలి. దాని కోసం కష్టపడాలి. నేను కష్టపడి లక్ష్యాన్ని ఎంచుకున్నాను కాబట్టే 30 ఏళ్లుగా ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్నా. రెండు సార్లు ఎంపీగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన. ఇప్పుడు కేంద్రమంత్రిగా సేవలందిస్తున్నా. మీరంతా కష్టపడండి. తల్లిదండ్రులు మీకోసం పడుతున్న కష్టాలను గుర్తుంచుకోండి. తలదించుకుని చదవండి. తల ఎత్తుకునేలా ఉన్నత స్థానానికి చేరుకోండి. పట్టుదల, క్రమశిక్షణ, లక్ష్యం ఉంటేనే సక్సెస్ అవుతారనే విషయాన్ని గుర్తుంచుకోండి. దీనికి బాబాసాహెబ్ అంబేద్కరే పెద్ద ఉదాహరణ"అని చెప్పారు. **ఎంపీగా ఉన్నంత కాలం సైకిళ్లను పంపిణీ చేస్తా..** "నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నంత కాలం ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిర్ లో టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తా. ఓట్ల కోసం, పేరు కోసం సైకిల్ ఇవ్వడం లేదు. విద్యార్థుల రెగ్యులర్ గా స్కూల్ కు వెళ్లి బాగా చదువుకుని భవిష్యత్తులో బాగుపడాలనే ఉద్దేశంతోనే సైకిళ్లను ఇస్తున్నా. త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్ కేజీ నుండి 6వ తరగతి వరకు 'మోదీ కిట్స్' ను పంపిణీ చేస్తాం. ఒక స్కూల్ బ్యాగ్ తోపాటు వాటర్ బాటిల్, పెన్ను, పెన్సిళ్లు, నోట్ పుస్తకాలు, రబ్బర్ ను 'మోదీ కిట్స్' పేరుతో అందిస్తా. తప్పనిసరిగా వినియోగించుకుని బాగా చదువుకుని రాణించాలని విద్యార్థులను కోరుతున్నా."అని తెలిపారు. **ఈనాడు విలేకరి ఓదెలు కుటుంబాన్ని పరామర్శించిన బండి సంజయ్:** సైకిళ్ల పంపిణీ కార్యక్రమం అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మానకొండూరు ఈనాడు విలేకరి ఓదెలు నివాసానికి వెళ్లారు. ఇటీవల ఓదెలు తండ్రి కొండయ్య అనారోగ్యంతో మరణించారు. ఈ నేపథ్యంలో ఓదెలు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలి..

**రానున్న రెండు రోజులపాటు వర్షసూచనల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...**

**విగ్రహాల ప్రతిష్ఠాపన నుండి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి**

**పెండింగ్ కేసుల పరిష్కారం పట్ల పోలీస్అధికారులు మరింత చొరువ చూపాలి...**

**పోలీస్ అధికారులతో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశం లో జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకాన్**




**మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు26(పి.సి.డబ్ల్యూ న్యూస్):** బుధవారం నుండి ప్రారంభం అయ్యే గణేష్ ఉత్సవాలను జిల్లా లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్, పోలీస్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కేంద్రం లోని సమావేశ హాల్ నందు జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా గత నెలలో జిల్లా లో పోలీస్ స్టేషన్ ల వారీగా నమోదు అయిన కేసుల వివరాలు, ఆయా కేసులలో అధికారులు చెందించిన పురోగతి నీ పరిశీలించారు.నేర సమీక్షా లో భాగంగా రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని, జిల్లాలో శాంతిభద్రతల పర్యవేక్షణపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.విగ్రహాల ప్రతిష్ఠాపన నుండి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ఉత్సవ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనంతరం పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, వాటికి గల కారణాలను తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు.గంజాయి రవాణా, పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు, గంజాయి, ఇతర మాదక ద్రవ్యా ల నిర్మూలనలో భాగంగా స్థానిక పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్



కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.గ్రామలలో చిన్న చిన్న గొడవలు అయినప్పుడు వెంటనే తగు చర్యలు తీసుకోవడం ద్వారా వాటి పలితంగా జరిగే పెద్ద నేరాలను జరుగకుండా ఆపగలగవచ్చు అని అన్నారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలో బీట్ సిస్టం ను మరింత మెరుగుపరచాలని, లాక్ వేయబడిన ఇండ్లను ముందు గా గుర్తించి నైట్ బీట్ లో అలాంటి ఇండ్ల పై దృష్టి పెట్టి ప్రాపర్టీ నేరాలు జరుగకుండా చూడాలని అన్నారు. నమోదు అయినా కేసులలో అరెస్ట్ పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. షీ టీం ద్వారా ఈవ్ టిజింగ్ వంటివి జరుగకుండా అరికట్టాలని అన్నారు. సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్నందున ప్రజల్లో వాటిపై మరింత అవగాహన పెంచాలని, సైబర్ వారియర్స్ కు రోజు తగిన సూచనలు ఇస్తూ సైబర్ బాధితులకు హెూల్డ్ చేసిన అమౌంట్ రిఫండ్ అయ్యేలా చూడాలని అన్నారు. ఆయా కేసులలో పెండింగ్ వారెంట్‌లను అమలు చేయాలని, సూచించారు.రోడ్డు ప్రమాదాలపై చర్చించి, తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. డి. ఎస్పీ లు తిరుపతి రావు, క్రిష్ణ కిషోర్ , శ్రీనివాస్ , ఎస్బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, డి సి ఆర్ బి సీఐ, ఇతర సీఐ లు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ఐటీ, డీసీ అర్బీ విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఈడి అనుమతితో నల్గొండ బస్సును పునః ప్రారంభించిన తొర్రూర్ డిఎం

**తొర్రూర్- తిరుమలగిరి,మోత్కూర్, నల్గొండ**



**తొర్రూర్ ప్రతినిధి,ఆగస్టు 26(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబా ద్ జిల్లా తొర్రూరు టీజీఎస్ ఆర్టీసీ బస్టాండ్ నుండి వేసవికాలంలో తొర్రూర్ నుండి మోత్కూరు నల్గొండ వరకు సూపర్ ఎక్స్ప్రెస్ బస్సు ను ప్రారంభించారు. ఎంతో ప్రజాధరణం పొందిన ఈ బస్సుకు కొన్ని ఆటంకాలు ఎదురు కావడంతో అర్ధాంతరంగా బస్సులు రద్దు చేయాల్సి వచ్చింది. గత రెండు రోజుల క్రితం తొర్రూరు బస్టాండుకు వచ్చిన తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ కరీంనగర్ జోన్ అధికారి సల్మాన్ రాజ్ తొర్రూర్ బస్టాండ్ సందర్శించి నప్పుడు తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి నల్గొండకు బస్సు నడిపించేందుకు ఈడి ని అనుమతి కోరారు. సానుకూలంగా స్పందించిన ఈడి సల్మాన్ రాజ్ నల్గొండ బస్సు నడిపించేందుకు అనుమతులు ఇచ్చారు. ఈ బస్సు ఉదయం తొర్రూరు నుండి 8:30 కు బయలుదేరి తిరుమలగిరి,మోత్కూరు,నల్గొండ వేడుకుంటుందని డిపో మేనేజర్ పద్మావతి తెలిపారు. ఈ బస్సు మంగళవారం నుంచి పున ప్రారంభించారు. ప్రయాణికులు గమనించి బస్సును ఆదరిస్తారని కోరుతున్నాం. తొర్రూర్ నుండి నల్గొండకు వెళ్లే ప్రయాణికులు గతంలో కూడా దయల్ యువర్ డిఎంలో పదే పదే ప్రస్తావన తీసుకొచ్చారు. తిరుగు ప్రయాణంలో అదే మార్గం గుండా తోరూర్ చేరుకుంటుంది.

# తొర్రూర్ బస్టాండ్‌లో రెచ్చిపోతున్న దొంగలు

- **ఒకే రోజు రెండు సెల్ ఫోన్లు దొంగతనాలు**
- **పోలీసులకు ఫిర్యాదు అందజేసిన బాధితులు**




**తొర్రూర్ ప్రతినిధి, ఆగస్టు 26(పీసీడబ్ల్యు న్యూస్):** మహబూబాద్ జిల్లా తొర్రూరు టీజీఎస్ ఆర్టీసీ బస్టాండ్ లో రెచ్చిపోతున్న దొంగలు గతంలో బస్టాండ్ లో దొంగతనాలు భారీగా జరుగుతున్నాయని అటు పోలీసులు,ఆర్టీసీ అధికారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. బస్టాండ్ లోని కంట్రోలర్ దొంగతనాలు జరుగుతున్నాయని పదేపదే మైక్ లో చెప్తున్న కూడా దొంగలు రెచ్చిపోతున్నారంటే ఇరువైపులా తప్పు ఉన్నదని అంటున్నారు కొందరు ప్రయాణికులు. బస్సు వచ్చే వరకు సెల్ ఫోన్లో ముచ్చటించటం బస్సు వచ్చిన తర్వాత సెల్ ఫోన్ పై జేబులో పెట్టుకోవడం వాళ్ల దొంగతనాలు జరుగుతున్నాయని అంటున్నారు. పండుగ సమయాల్లో రద్దీగా ఉన్న సమయంలో దొంగలు దొంగతనానికి పాల్పడుతున్నారు. ప్రయాణికుల కోసం పోలీసులు కూడా ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీసీ కెమెరాలు తనిఖీలు నిర్వహించి వారికి అప్పగిస్తూనే ఉన్నారు. మంగళవారం రోజున మహబూబాబాద్ కి చెందిన సెల్ఫోన్ బాధితుడు బస్సు ఎక్కుతూ ఉన్న సమయంలో సెల్ఫోన్ పోయిందని తొర్రూర్ బస్టాండ్ లో ఫిర్యాదు ఇచ్చాడు. వరంగల్ జిల్లాకు చెందిన పున్నేలు దేవస్థానం గ్రామస్తుడు ఖమ్మం బస్సు ఎక్కుతూ ఉండగా తన సెల్ ఫోన్ దొంగతనానికి గురైందని తొర్రూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వెంటనే తోరూర్ పోలీస్ స్టేషన్ పోలీసుల బృందం బస్టాండ్ లో తనిఖీ చేసేందుకు వచ్చి బాధితుల నుండి వివరాలు తీసుకున్నారు. బస్టాండ్లో పరిస్థితులను గమనిస్తే ప్రయాణికుల తొందరపాటు వారికి ఉన్న విలువైన వస్తువులను అజాగ్రత్తగా పెట్టుకోవడమే దొంగలకి వారి వస్తువులు దొంగలించేందుకు అణువుగా మారుతున్నాయని పరిశీలకులు పేర్కొంటున్నారు.

# జిల్లా సైనిక్ బోర్డులోన్యాయ సేవ క్లినిక్‌ని ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**జి.భవాని చంద్ర జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సంగారెడ్డి.**

**జిల్లా కార్యదర్శి, న్యాయ సేవ అధికార సంస్థ సంగారెడ్డి బి.సౌజన్య**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ పి.సామ్ కోశి, కలిసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగ 8 జిల్లాలకు సంబంధించిన జిల్లా సైనిక్ బోర్డులోన్యాయ సేవల క్లినిక్‌ని వర్చువల్ గాఆవిష్కరించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవానీ చంద్ర , కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలోఉన్నా జిల్లా సైనిక్ కార్యాలయం నందు జిల్లా సైనిక్ బోర్డులోన్యాయ సేవల క్లినిక్ ను ప్రారంభించడం జరిగింది,ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జీ.భవాని చంద్ర మాట్లాడుతూ దేశ సరిహద్దులను కాపాడే సైనికులు తమ కుటుంబాలు ఎదుర్కొంటున్న చట్టపరమైన సమస్యల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.కఠినమైన భూభాగాలు సుధీర ప్రాంతాలలో సైనికులు పనిచేస్తున్నప్పుడు దేశీయ చట్టపరమైన భారాల నుండి ఉపశమనం పొందేందుకు జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ (ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ) ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ సూర్యకాంత్ శ్రీనగర్‌ల ఎ ఎల్ ఎస్ ఏ వీర్ పరివార్ సహాయత యోజన 2025' ను ప్రారంభించారని తేలిపారు ఈ కొత్త చొరవ కింద, దేశీయ చట్టపరమైన భారాల నుండి సైనికుల కుటుంబాలకు ఉపశమనం కలిగించడానికి మొదటి సారిగా చట్టపరమైన సహాయం అందించబడుతుంది అన్నారు,'మీరు సరిహద్దుల వద్ద దేశానికి సేవ అందిస్తున్న మీకు,మేము ఇంట్లో మీ కుటుంబాన్ని జాగ్రత్తగా చూసుకుంటాము' అనే సందేశం ఇందులో ఉందని ,వీర్ పరివార్‌కు చట్టపరమైన సేవలు సహాయం అందించడానికి జిల్లా సైనిక్ బోర్డులలో న్యాయ సేవల క్లినిక్‌లను ఏర్పాటు చేయడానికి ఇది వీలు కల్పిస్తుందని వారు తెలిపారు.సుదూర ప్రాంతాలలో నియమించబడిన సైనికులు ఆస్తి, గృహ వివాదాలకు సంబంధించిన చట్టపరమైన కేసులను కొనసాగించలేకపోతున్నారని ఈ పథకం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పుడు,ఈ పథకం కింద,అటువంటి కేసులు కోర్టులలో సరిగ్గా ప్రాతినిధ్యం వహించేలా చూసుకోవడానికి నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ జోక్యం చేసుకుంటుంది.పథకం యొక్క ఉద్దేశ్యం ఈ చొరవ మారుమూల ప్రాంతాలలో మోహరించబడిన సైనికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సవాలును పరిష్కరిస్తుంది, వారు తరచుగా కుటుంబ ఆస్తి వివాదాలు లేదా గృహ సమస్యలు వంటి వ్యక్తిగత చట్టపరమైన విషయాలను కొనసాగించలేకపోతు న్నారు. ఈ కార్యక్రమం కింద, దేశవ్యాప్తంగా ఉన్న కోర్టులలో ఇటువంటి కేసుల ప్రాతినిధ్యం ఉండేలా ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ నిర్ధారిస్తుంది, సాయుధ దళాల సిబ్బందికి మాత్రమే కాకుండా బి ఎస్ ఎఫ్, సి ఆర్ పి ఎఫ్, ఐ టి బి పి, పారామిలిటరీ దళాలకు కూడా మద్దతునిస్తుంది."దేశాన్ని రక్షించే వారి ప్రయోజనాలను కాపాడటానికి న్యాయవాదులు ముందుకు రావాలి" అని నొక్కి చెప్పారు.ముఖ్య లక్షణాలు:**సైనికులు పారామిలిటరీ దళాల కుటుంబాలకు ఉచిత న్యాయ సహాయం.** ఆస్తి వివాదాల నుండి కుటుంబ సమస్యల వరకు ఉన్న కేసుల కవరేజ్. ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ, ద్వారా సమన్వయం చేయబడిన దేశవ్యాప్త చట్టపరమైన మద్దతు ఉంటుంది అన్నారు, ఎన్ ఎ ఎల్ ఎస్ ఏ వీర్ పరివార్ సహాయత యోజన 2025 అని పిలువబడే ఈ చొరవ, క్లిష్ట ప్రాంతాలలో ఉన్న సైనికులను దేశీయ చట్టపరమైన వివాదాల భారం నుండి ఉపశమనం కలిగించడం, వారి కుటుంబాలకు సరైన చట్టపరమైన ప్రాతినిధ్యం లభించేలా చూడటం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ లీగల్ క్లినిక్ నందు ప్రతి శనివారం రోజు జిల్లా సైనిక్ బోర్డ్ నందు ఒక న్యాయవాది పారా లీగల్ వాలంటీర్ మాజీ సైనికులు న్యాయ సలహాలు కోరకు అందుబాటులో ఉంటారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కమ్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి జి.భవానీ చంద్ర, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్య దర్శి బి.సౌజన్య, న్యాయ వాదిడి. అపర్ణ,పారాలీగల్ వాలంటీర్ లక్ష్మీనారాయణ ,మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి**

**పేషంట్ల సౌకర్యార్థం ఆసుపత్రిలో వెంటనే టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి**

**అప్పటి వరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్ 1800 4253424 కు సంప్రందించవచ్చు**





**హన్మకొండ ఆగస్టు 26(పిసిడబ్ల్యు న్యూస్):** ఎంజీఎం ఆసుపత్రికు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనఖీ చేశారు. ఆసుపత్రిలోని ఓ పి జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, సైక్రియాటిక్, ఇంటెన్సివ్ కేర్ సర్జికల్ యూనిట్, ఎమర్జె న్సీ క్యాజువాలిటీ తదితర విభాగాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి ఆయా వార్డుల్లో అందుతు న్న వైద్య సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకు న్నారు ఎప్పుడు, ఏ ఇబ్బం దితో ఆసుపత్రికి వచ్చారు, డాక్టర్లు చూశారా,మందులు ఇచ్చారా, పరీక్షలు చేస్తున్నారా, నర్సులు, సిబ్బంది సేవలపై రోగులను అడిగి కలెక్టర్ ఆరా తీశారు. ఓపి సేవలు, ఆన్లైన్ రిజిస్ట్రే షన్ లను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా ఎక్కువ మంది రోగులు వస్తున్నందున దానికను గుణంగా త్వరితంగా సేవలు అందేలా చూడాల న్నారు. ఆసుపత్రిలో పేషెంట్లకు శుభ్రమైన తాగునీరు అందిస్తున్నారా అని తెలుసుకున్నారు. ఆసుపత్రులు అవసరమ య్యే మందులు ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలన్నా రు. పారిశుద్ధ్యం అంశంలో ఎటువంటి లోటు పాట్లు ఉండటానికి వీలు లేదని, అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఫార్మసీ స్టోర్ లో అన్ని రకాల డ్రగ్స్ (మందులు) అందుబాటు లో ఉండాలని, వైద్య శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటి కప్పుడు ఫాలో అప్ అవుతూ ఆసుపత్రిలో మందుల స్టాక్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్ సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోగుల సౌకర్యార్థం ఫార్మసి వద్ద అదనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి లోని జనరల్ మెడిసిన్ విభాగ డాక్టర్లు అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్య మంత్రి ఎం జి ఎం పై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారుపేషంట్ల సౌకర్యార్థం ఆసుప త్రిలో వెంటనే టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి అన్ని విభాగాల వార్డ్ ల వద్ద ప్రదర్శించాలని అన్నారు. అప్పటి వరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424 కు సంప్రందించి వైద్యానికి చికిత్సకు సంబంధించిన ఫిర్యాదులు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. డాక్టర్లు, సిబ్బంది అందరూ ఎఫ్ ఆర్ సి ద్వారా నే హాజరు ఖచ్చితంగా వేయాలని అన్నారు. సమయపాలన పాటిస్తూ రోగులకు మానవతా దృక్పథంతో, అంకిత భావంతో వైద్య సేవలు అందించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య పరీరక్షనే దేయంగా సమష్టిగా పనిచేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. డెంగ్యూ, సీజనల్, ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషెంట్లకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన సేవలు అందించాలని సూచించారు. ఓ పి లో ఎక్కువమంది పేషంట్లు వస్తున్నందున వారిని త్వరితంగా వైద్య సేవలు అందించేందుకు వైద్యుల సంఖ్య పెంచడం లేదా షిఫ్టుల వారిగా డాక్టర్లను ఏర్పాటు చేయాలని పర్య వేక్షకులకు సూచించారు. ప్రతిరోజు ఆసుపత్రిలోని అన్ని విభాగాల వైద్య సేవల నివేదిక విధిగా పంపాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లో అన్ని విభాగాల వద్ద ఏర్పాటు చేసిన 20 ఫిర్యాదుల పెట్టెలలో పేషేంట్లు వేసిన ఫిర్యాదుల ను డాక్టర్ల సమక్షంలో తెరచి ఆయా సమస్యలు లేకుండా చూడాలని, డబ్బులు అడిగిన సెక్యూరిటి గార్డు పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, నర్సుల సేవలపై వచ్చిన ఫిర్యాదులను హెడ్ నర్స్ చే చదివించి సంబంధిత పై తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలోని వర్క్ షాప్ ప్రాంతంలో ప్రైవేట్ దుకాణాల వెండింగ్ జోన్ ఏర్పాటుకు కొనసాగు తున్న పనులను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. క్యాజువాలిటీకు అత్యవసరంగా పేషెంట్లకు తీసుకురావడానికి, తిరిగి వెళ్ళుటకు ఒకే దారి ఉన్నందున ప్రత్యామ్నా యంగా క్యాజువాలిటీ ముందు భాగంలో దారి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వర్షాల వల్ల క్యాజువాలిటీకు వచ్చే రహదారి పై గుంతలను పరిశీలించిన కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను పిలిపించి తక్షణమే మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. పార్కింగ్ జోన్ కు కూడా ప్రతిపాదించాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం పర్యవేక్షకులు డాక్టర్ కిషోర్, డిప్యూటీ మెడికల్ సూపర్డెంట్లు డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, డాక్టర్ మురళి, ఆర్ ఎం ఓ లు అశ్విన్ కుమార్, శశి కుమార్, వసంత్, అన్ని విభాగాల హెచ్ ఓ డి లు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ ఆకస్మికంగా తనిఖీ చేసిన సీఐ మల్లేష్, ఎంపీడీవో జయ శ్రీ





**చిట్యాల, ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక బీసీ హాస్టల్‌ను చిట్యాల సిఐ మల్లేష్, ఎంపీడీవో జయశ్రీ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటశాల గదిని, పరిశీలించారు, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు వర్షాకాలంలో జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఎంపిఓ రామకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ రవికుమార్ విద్యార్థులు ఉన్నారు.

# మట్టి గణపతిని ప్రతిష్టిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

**● వరంగల్ ట్రాఫిక్ సిఐ కోదూరి సుజాత**



**హన్మకొండ ఆగస్టు 26 (పిసిడబ్ల్యు న్యూస్):** పవిత్రమైనది మట్టి వినాయక ప్రతిమ అని, మట్టి గణపతిని పూజిస్తే ప్రకృతి దేవుని దీవెనలు పుష్కలంగా ఉంటాయని వరంగల్ ట్రాఫిక్ సిఐ కోదూరి సుజాత అన్నారు. శ్రీ వెంగమాంబ సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం బట్టల బజారు లోని బాలానగర శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం ఎదురుగా మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని సిఐ సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మట్టి గణపతులనే పూజించి పర్యావరణ పరి రక్షణకు దోహద పడాలని సూచించారు. ప్రతీ నెల పౌర్ణమి వేళ అన్నప్రసాద వితరణ చేస్తూ అన్నార్తుల ఆకలి తీర్చడమే కాకుండా పర్యావరణ హిత మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేసిన వెంగమాంబ సేవా సమితి నిర్వాహకుల ను సీఐ సుజాత అభినం దించారు. ఈ కార్య క్రమంలో నిర్వాహకుడు దివ్వెల పూర్ణచందర్, అంబికా దర్బార్ బత్తి డిస్ట్రిబ్యూటర్ యాద శ్రీనివాస్, సభ్యులు శాంతి ప్రియ, పద్మ, పృధ్వీ కృష్ణ, జ్యోతి, అశోక్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులతో మట్టి వినాయకుల తయారీ




**చిట్యాల, ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో వినాయకుని మట్టి విగ్రహాలను తయారు చేయించి పర్యావరణంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యశాఖ అధికారి కోడెపాక రఘుపతి బహుమతులను ప్రధానం చేశారు. కృత్రిమ రంగులు పర్యావరణానికి హానిచేస్తాయని పర్యావరణహితంగా పండుగలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొమ్మ రాజమౌళి, సరళ దేవి, శ్రీనివాస్, విజయలక్ష్మి, నీలిమారెడ్డి, సుజాత, సదయ్య, శంకర్, సూధం సాంబమూర్తి, ఉస్మాన్ అలీ, మౌనిక, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు నిరసన కార్యక్రమాన్ని

# విజయవంతం చేయాలి

**● జేఏసీ చైర్మన్ బూరుగు రవి కుమార్**



**చిట్యాల (భూపాలపల్లి), ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ జాయింట్ యాక్షన్ కమిటీపిలుపుమేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని పెన్షన్ విద్రోహ దినమైన సెప్టెంబర్ 1న నిర్వహించే సిపిఎస్ రద్దు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయలని చైర్మన్, బూరుగు రవి కుమార్ పేర్కొన్నారు. టీఎన్జీవో భవన్లో నిర్వహించబడిన టీజీ ఈ జేఏసీ కార్యవర్గ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటవ తారీఖున పెన్షన్ విద్రోహ దినాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉదయం 11 గంటలకు నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని, కావున పెద్ద ఎత్తున ఉద్యోగస్తులు పాల్గొనాలని ఆయన కోరారు. ఈసందర్భంగా సెక్రటరీ జనరల్ విజయలక్ష్మి గారు మాట్లాడుతూ సెప్టెంబర్ 8న ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే బస్సు యాత్రలలో ఉద్యోగులు పాల్గొనాలన్నారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో, అడిషనల్ సెక్రటరీ జనరల్ సుభాకర్ రెడ్డి గారు, తదితరులు పాల్గొన్నారు. డీటీఎఫ్ పక్షాన అశోక్, తిరుపతి, టీపీటీఎఫ్ నాయకులు బి సేవానాయక్, టీఆర్టీఎఫ్ రఘుకుమార్, నల్గోతరగతి ఉద్యోగుల నాయకులు శంకర్, విజయ్, మొండయ్య, రెవిన్యూ శాఖ తరుపున సురేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ తరుపున ప్రవీణ్ కుమార్, మెడికల్ ఫోరమ్ తరుపున మురళీధర్ రెడ్డి, విజయ్ టీఎన్జీఓ పక్షాన దశరథ్, షఫీ సర్కార్, సత్యనారాయణ, భార్గవ్, వంశీ, ఇరిగేషన్ శాఖ పక్షాన అన్వర్ మొదలగు వారు పాల్గొనడం జరిగినది

# కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు పండగలంటే ఎందుకు చులకణ

**విధులలో చేత్త చేదారంతో నిండి దుర్వాసన వీధిదీపాలు వెలగపోవడం గురించి**

**కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు వినతి పత్రం..**



**కరీంనగర్ టౌన్ ఆగస్టు 26(పిసిడబ్ల్యూ న్యూస్):** వినాయక చవితి పండుగాకు విధిదీపాలు (స్ట్రీట్ లైట్స్) వెలగడం లేదు మరియు కరీంనగర్ విధులలో చేత్త చేదారం తో నిండి దుర్వాసన గురించి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది, హిందువుల ఆరధ్య దేవుడు అయిన వినాయక చవతి పండగా సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది ఎటువంటి ఏర్పాట్లు చేయలేదు. కరీంనగర్ విధులలో వీధిదీపాలు వేలగడం లేదు. బోయవాడ, సిక్వాడి, టవర్ సర్కిల్, ప్రకాశం గంజ్ ఏరియాలలో సానిటేషన్ అద్వనంగా మారి ప్రజలు ఇచ్చింది పడుతున్నారు. ఇప్పుడు వచేతువంటి పండగల సమయంలో ఈ నిర్లక్ష్యం ఎందుకు. కరీంనగర్ లోని 66 డివిజన్ లలో వీధిదీపాలు మరియు శానిటేషన్ మేరుగు పరచాలని కరీంనగర్ ప్రజల తరపునా కోరుతున్నానని అడ్వకేట్ సర్దార్ సోహన్ సింగ్ అన్నారు.

# జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ ఫ్లెక్సీలను బిజెపి పార్టీ నాయకులు దహనం చేసిన విషయంపై కమిషనర్‌కి పిర్యాదు...



**కరీంనగర్ టౌన్ ఆగస్టు 26(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ ఫ్లెక్సీలను బిజెపి పార్టీ నాయకులు కిరోసిన్ పోసి నిప్పు పెట్టి దహనం చేసిన విషయంపై కమిషనర్ ఆఫ్ పోలీస్ కరీంనగర్ కి పిర్యాదు ఇవ్వడం జరిగింది. మా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జనహిత పాదయాత్ర సందర్భంగా కరీంనగర్ నగరంలో ఇందిరాగాంధీ చౌక్ లో మా నాయకులైన టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి స్వాగతం తెలుపుతూ.కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ ఫ్లెక్స్ స్వాగత ఫ్లెక్సీలు బ్యానర్లు ఏర్పాటు చేసిన వాటిని తేదీ 25 /8 /2025 రోజు సాయంత్రం బిజెపి పార్టీకి చెందిన నాయకులు అనగా మా కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ లు ఉన్న ఫ్లెక్సీ ని బిజెపి నాయకులు కిరోసిన్ పోసి నప్పు పెట్టడ జరిగింది. ఈ చర్యతో మా కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రతిష్టకు భంగం కలిగిందని తెలియజేస్తూ బిజెపి నాయకులు చేసిన చర్యలో భాగంగా ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయని తెలియజేస్తూ సీపీ కు తెలిపి ... బిజెపి సదరు నాయకులపై దయచేసి ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దోషులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సవినయంగా మనవి చేయడం జరిగిందని. గంగుల దిలీప్ కుమార్ నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధి కరీంనగర్ తెలిపారు.

# మిర్యాలగూడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ



**మిర్యాలగూడ ఆగస్టు 26(పిసిడబ్ల్యూ న్యూస్):** మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పట్టణ ప్రజలకు, మహిళలకు మట్టి పంపిణీ విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేశ నలుమూలల ఆది దేవుడిగా కొలుచుకునే గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో శాంతి యుతంగా నిర్వహించుకోవాలని అన్నారు. అలాగే ప్రతిఒక్కరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని కోరుకుంటున్నాను అని అన్నారు. విగ్రహం ఎంత చిన్నగా ఉన్న వేడుక ఉత్సవం ఘనంగా ఉండాలని అన్నారు .రాబోయే రోజుల్లో అన్ని కులాలు, మతాలు, పార్టీల ప్రజలను కలుపుకొని ఒక కమిటీగా ఏర్పాటు చేసి నియోజకవర్గ వ్యాప్తంగా మట్టి విగ్రహాల వినియోగం పెంచేందుకు పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాజశేఖర్ రాజు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు

# సన్ షైన్ స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ జన్మదినం సందర్భంగా ఘనంగా సేవా కార్యక్రమాలు..








## రక్తదానం, ఉచిత ఆరోగ్య శిబిరం

**పెద్దపల్లి ఆగస్టు 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని సన్ షైన్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీ సయ్యద్ నసీర్ జన్మదిన వేడుకలు ఈ రోజు విశేషంగా, ఉత్సాహభరితంగా, సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించబడ్డాయి. సాధారణంగా పుట్టినరోజు వేడుకలు కేవలం శుభాకాంక్షలతో, కేక్ కటింగ్‌తోనే పరిమితమైపోతుంటే, సయ్యద్ నసీర్ తమ జన్మదినాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా మార్చి, ప్రజలకు మేలుచేసే ఒక స్ఫూర్తిదాయకమైన ఉదాహరణగా నిలిచారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం మరియు ఉచిత ఆరోగ్య పరీక్షా శిబిరం నిర్వహించబడగా, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రక్తదానం అనేది ప్రాణదానం అనే నానుడిని నిలబెట్టే విధంగా పెద్ద సంఖ్యలో యువకులు, శ్రేయోభిలాషులు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ప్రతి చుక్క రక్తం ఒక విలువైన ప్రాణాన్ని కాపాడగలదని, అందుకే ప్రతి ఒక్కరూ రక్తదానంలో భాగస్వాములు కావాలని వైద్యులు మరియు అతిథులు పిలుపునిచ్చారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ పులి ధర్మేందర్ (M.B.B.S, M.D.DCH) చిన్నారులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, తల్లిదండ్రులకు అవసరమైన సూచనలు మరియు మందులు అందించారు. ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులోనే పిల్లలకు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం చాలా అవసరమని, ఈ తరహా ఆరోగ్య శిబిరాలు చాలా ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ రక్తదానం అనేది అత్యంత పవిత్రమైన దానం అని, ఇది మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. అలాగే సన్ షైన్ స్కూల్ విద్యార్థులకు కేవలం విద్య మాత్రమే కాకుండా, సేవా భావం, దేశభక్తి, పరిశుభ్రత వంటి విలువలను కూడా నేర్పడంలో ముందంజలో ఉందని కొనియాడారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీ సయ్యద్ నసీర్ మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు మరియు



శ్రేయోభిలాషులు అందించిన ప్రేమ, ఆదరణకు నేను హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు . రక్తదానం అనేది ప్రాణాలను రక్షించే అమూల్యమైన దానం, కాబట్టి ప్రతీ ఒక్కరూ ఈ దాతృత్వంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. అదనంగా ఆయన నిరుపేద కుటుంబాలకు బియ్యం పంపిణీ చేసి పేద ప్రజలకు తోడ్పాటునందించారు. లయన్స్ క్లబ్ ప్రముఖ సభ్యులు పెద్దపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు బోడకుంట రామ్‌కిషన్, లయన్ జయపాల్ రెడ్డి, శశాంక, మీసాల సత్యనారాయణ, పెద్దపల్లి రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్, జక్కుల సైల్లు, మట్టా రామ్‌రెడ్డి, హరిప్రసాద్, పాంపాటి శ్రీకాంత్, ఉపాధ్యాయులు నిహారిక, మమత, అంజుమ్, జెస్సి, సుప్రియ, జోష్ణ, శ్రీలక్షిత, నరేష్, మోహన్, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. కరెస్పాండెంట్ సయ్యద్ నసీర్ తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, వారి ప్రోత్సాహమే ఇలాంటి సేవా కార్యక్రమాలకు బలమని పేర్కొన్నారు.